# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు

శుక్రవారం 26, ఆగష్టు 2022 16 పేజీలు


## కానిస్టేబుల్ రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

-వరంగల్ పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి



16లో...



2 లో..

## ఘనంగా.. కేయూ

# స్నాతకోత్సవం

- విజయానికి దగ్గరి దారులు వెతకొద్దు
-రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళసై సౌందర రాజన్

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 25, ప్రభాతవార్త:

విజయానికి దగ్గర దారులు వెతకొద్దు అని తెలంగాణ రాష్ట్ర గవర్నర్, కాకతీయ విశ్వవిద్యాలయ ఛాన్సలర్ డాక్టర్ తమిళ సై సౌందర రాజన్ అన్నారు. గురువారం ఉదయం కాకతీయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేష్ నేతృత్వంలో విశ్వవిద్యాలయంలో నిర్వహించిన 22వ స్నాతకోత్సవంలో ఛాన్సలర్ హోదాలో గవర్నర్ పాల్గొన్నారు. పీహెచ్‌డీ పట్టభద్రులను, బంగారు పతకాల విజేతలనుద్దేశించి ఆమె ప్రసంగించారు. విజయానికి దగ్గర దారులు వెతకొద్దని, తాత్కాలిక సంతోషం కోసం విద్యార్థులు రాజీపడవద్దని ఆమె కోరారు.

## రాజ్యాంగాధిపతికి..

# ఏదీ గౌరవం..?



ఓరుగల్లు గవర్నర్ పర్యటనలో ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు డుమ్మా...! అసహనం వ్యక్తం చేసిన గవర్నర్

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ, ఆగస్టు 25

పార్టీలకు అతీతంగా రాజకీయాలకు అతీతంగా రాజ్యాంగ అధిపతి అయిన గవర్నర్ పర్యటనలో అధికారులు, ప్రజా ప్రతి నిధులు, ప్రోటోకాల్ పాటించా లనే నిబంధనలు ఉన్నప్పటికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళ్‌సై సుందర్‌రాజన్‌కు ఓరు గల్లు పర్యటనలో గవర్నర్‌కు మారో మారు ఓరుగల్లు జిల్లా ఉన్నతా ధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రోటోకాల్ పాటిం చడంపై సర్వత్రా విమర్శలు వెల్లు వెత్తుతు న్నాయి. గురువారం ఉత్తర తెలంగాణకే తలమా నికమైనటువంటి కాకతీయ

16లో...

## గిరిజన దర్బార్ గ్రీవెన్స్‌డేకు..

# విశేషస్పందన



ఐటీడిఏ పీఓ అంకిత్

కొత్తగూడ ఆగస్టు 25 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో గురువారం సమీకృత గిరిజనాభివృద్ధి ఏటూరునాగారం ఐడీడిఏ పిఓ అంకిత్ ఆధ్వర్యంలో గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల సమస్యలపై గిరిజన దర్బార్ గ్రీవెన్స్‌డే నిర్వహించారు. ఈ సమావేశానికి మూడు మండలాల అధికారులు హాజరుకాగా ఒక్కొక్కరిని పరిచయం చేసుకున్నారు. అనంతరం ప్రజల వద్ద నుండి దరఖాస్తులను తీసుకొని వెంటనే ఆయా శాఖ అధికారులకు సూచించి పరిష్క రించాలని పిఓ తెలిపారు. 131 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. ఆర్‌ఎఫ్‌ఆర్ పట్టా ఉన్న భూమిలో నుండి విద్యుత్ లైన్ వేసిందుకు విద్యుత్ అధికారులు స్తంబాలను పంపిస్తే వాటిని వేయకుండా ఫారెస్టు అధికారులు అడ్డుకోవడంతో ఆ విద్యుత్ స్తంబాలు అక్కడినుండి తీసుకుపోవడం జరిగిందని గోవిందాపురం

2 లో..



## సిసి కెమెరాలు లేవు..

## వాటర్ ప్లాంట్లు పని చేయవు





2లో...

ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే, ఐటిడిఎ పిఓ

గూడూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త :

గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమపాఠశాలలు, గురుకులాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి మినరల్ వాటర్‌ప్లాంట్లు పని చేసేలా చూడాలని, సోలార్ సిస్టం అందుబాటులో ఉంచాలని ప్రతిపాదించినప్పటికీ ఐటిడిఎ అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడంపై మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఆగ్రహం వ్యక్తం చేసారు. గూడూరు పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో నిర్వహిస్తున్న గిరిజన సంక్షేమశాఖ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలను గురువారం ఆయన సందర్శించారు.

## నేరాల నియంత్రణలో పోలీస్ పాత్ర కీలకం

- పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలి
- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

16 లో..



## టీఆర్ఎస్‌తో రాజకీయ యుద్ధమే

(మొదటి పేజీ తరువాయి..)

వరకు పాదయాత్ర చేశారు.గ్రామాల్లో పాదయాత్ర చేస్తూ మహిళలను,రైతులను,విద్యార్ధుల యోగక్షేమాలతో పాటు ప్రభుత్వ పని తీరును అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ మాట్లాడుతూ ప్రజా సంగ్రామ యాత్రలో నిర్వహిస్తున్న క్రమంలో టిఆర్ఎస్ ప్రభుత్వం కుట్రతో నిర్బాందాల మధ్య దాడులకు పాల్పడి ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేసిందని దర్మాన్ని నమ్ముకున్న మాకు హైకోర్టు అనుకూలంగా తీర్పు ఇవ్వడం సంతోషమన్నారు.నేటి నుండి సీఎం కేసీఆర్ పండుగ చేస్కో అని ఎద్దేవా చేశారు.30సిటీ యాక్ట్ ఆదేశాల పత్రాలు సీపీ,సీఎం కేసీఆర్‌లు లామినేషన్ చేసుకొని ఆఫీసుల్లో పెట్టుకోమని హాస్యస ్పదంగా విమర్శించారు.యాత్ర ముగింపు జరిగిన చోటనే మొదలైందని భద్రకాళి అమ్మవారి దేవాలయం వరకు పాదయాత్ర కొనసాగుతుందని స్పష్టం చేశారు.నేటి నుండి సీఎం కేసీఆర్ పండుగ చేస్కో అని ఎద్దేవా చేశారు.త్వరలోనే లిక్కర్ స్కాం ఆరోపణలు బయటకొచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు..నేడు హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మధ్యాహ్నం 3గంటలకు నిర్వహించ తలపెట్టిన భారీ బహిరంగసభకు తండోప తండాలుగా బిజెపి కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.అనంతరం మల్లన్నస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.వారికి ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు,ఆలయ పూజారులు పూర్ణకుంబంతో స్వాగతం పలికారు.స్వామివారిని దర్శించుకున్నాక శేషవ్రస్తాలు,స్వామి జ్ఞాపికను బహుకరించి ఆలయ విశిష్టతను వివరించారు.కార్యక్రమంలో బిజెపివరంగల్,హన్మకొండ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్,రావుపద్మ,44 డివిజన్ కార్పొరేటర్ జలగం అనిత రంజిత్,రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్‌రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోహర్‌రెడ్డి,మాజీ మేయర్ బండ కార్తికరెడ్డి,రాష్ట్ర కిసాన్‌మోర్చ అధ్యక్షులు మలా ్లడి తిరుపతిరెడ్డి,నియోజకవర్గ కన్వీనర్ ముత్తిరెడ్డి కేశవరెడ్డి,బిజెపి జిల్లా కార్యదర్శి గుండెకారి కోటేశ్వర్‌రావు,జిల్లా కోశాధికారి బొల్లపెల్లి మహేశ్వర్‌గౌడ్,సీనియర్ నాయకులు కన్నయ్య, మండల పార్టీ అధ్యక్షులు అడ్డగట్ల రాజేంద్ర ప్రసాద్,కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

## తగ్గేదెలే... సభ నిర్వహించి తీరుతాం..

- ఎమ్మెల్సీ కవితపై వచ్చిన ఆరోపణలపై సీఎం స్పందించాలి
- కేసీఆర్ ఎనిమిదవ నిజాం
- కేసీఆర్ నిజాంపాలన, కుటుంబ పాలనను అంతమొందించేందుకే యాత్ర
- బీజేపీ ర్రాష్ట అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్‌కుమార్
- ఆగినచోటునుంచి ప్రారంభమైన ప్రజాసంగ్రామ యాత్ర

**స్టేషన్‌ఘన్‌ఫూర్, ఆగస్టు26, ప్రభాతవార్త:** కేసీఆర్ కుటుంబ అవినీతిని బయటపెట్టేందుకు ప్రస్తుతం జరిగే ఈ కౌరవ, పాండవ యుద్ధంలో ధర్మమే తప్పకుండా గెలుస్తుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ అన్నారు. మంగళవారం జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌ఫూర్ మండలం పామునూరు గ్రామశివారున ఆగిపోయిన ప్రజాసంగ్రామ యాత్రను అదేవిడిది వద్ద శుక్రవారం బండిసంజయ్ యాత్రను తిరిగి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తన కూతురు ఎమ్మెల్సీ కవిత ఢిల్లీ లిక్కర్ కుంభకోణం గురించి ప్రశ్నించినందుకు సమాధానం చెప్పలేక అక్రమ అరెస్టులకు పాల్పడ్డాడని విమర్శించారు. ఉన్నత న్యాయ స్థానంపై నమ్మకం ఉందని చివరకుధర్మమే గెలిచిందని తెలిపారు. అందుకే హైకోర్టు తన యాత్రకు అనుమతి ఇచ్చిందని పేర్కొన్నారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా తగ్గేదెలే అని యాత్రను సంపూర్ణంగా పూర్తిచేసి వరంగల్ సభ నిర్వహించి తీరుతామని స్పష్టంచేశారు. తన యాత్ర వల్ల కేసీఆర్ కుటుంబ భాగోతం బయటపడుతుందనే భయంతో యాత్రకు అడుగడుగునా అడ్డగించడానికి విశ్వప్రయత్నం చేస్తున్నాడని మండిపడ్డారు.

**- లిక్కర్‌స్కామ్‌నుంచి ప్రజలదృష్టి మరల్చడానికే యాత్రకు భంగం..:**

కూతురు కవిత లిక్కర్‌స్కామ్‌పై వస్తున్న ఆరోపణలనుంచి ప్రజల దృష్టి మరల్చడానికి సీఎం కేసీఆర్ తన అధికారాన్ని అడ్డుపెట్టుకుని యాత్రకు భంగం కలిగించారని ఆరోపించారు. ఇప్పటికైనా కవిత లిక్కర్ స్కామ్‌పై సీఎం స్పందించాలని డిమాండ్‌చేశారు. రాష్ట్రంలో కేసీఆర్ నిజాంనవాబు అరాచక పాలన కొనసాగుతుందని, కేసీఆర్ ఎనిమిదవ నిజామన్నారు. ఆనాటి నిజాం పాలనలో ప్రజలు అనేక కష్టాలు పడ్డారని, ఆ నిజాం పీడ విరగడయిందనుకుంటే కేసీఆర్ రూపంలో మరోనిజాం పాలన చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. కేసీఆర్ నియంత పాలన, కుటుంబ పాలన నిజాం పాలనను భూస్థాపితం చేయడానికే తాను ప్రజాసంగ్రామయాత్ర చేస్తున్నానని ఎంపీ సంజయ్ పేర్కొన్నారు. అనంతరం ఈ యాత్ర జఫర్‌గడ్ మండలం ఉప్పుగల్లు, కూనూరు గ్రామాల మీదుగా కొనసాగింది. ఈ యాత్రలో జిల్లా అధ్యక్షులు దశమంత్‌రెడ్డి, రాష్ట్రనాయకులు మాదాసు వెంకటేష్, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, బొజ్జపల్లి సుభాష్, ఇనుగాల యుగేంధర్‌రెడ్డి, జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు ఇనుగాల కరుణ యుగంధర్‌రెడ్డి, ఐలోని అంజిరెడ్డి, బుర్ర తిరుపతి, బీజేపీకార్యకర్తలు పాల్గొన్నారు.



## 2022-23 వార్షిక రుణ ప్రణాళిక 4036 కోట్లతో ఆమోదం

(మొదటి పేజీ తరువాయి..)

రుణ వితరణ జరిగిందన్నారు. ఈ సందర్భంగా బండ ప్రకాష్ మాట్లాడుతూ కిసాన్ క్రెడిట్ కార్డులు, డైరి ఫిసరీస్ రైతులకు కూడా ఇవ్వాలని స్వయం సహాయక సంఘాలకు పట్టణాలతో పాటు గ్రామాల్లో లక్ష్యాన్ని సాధించాలని అందుకు బ్యాంక్ సిబ్బంది అధికారుల సమన్వ యంతో పనిచేయాలని మొండి బకాయిల విషయంలో కృషి చేసి ప్రస్తుత లక్ష్యాన్ని సాధించాలని పిఎంఈజీపి లక్ష్యాలను నిర్లక్ష్యం చేయవదన్నారు. పాడి పశువుల పరిశ్రమ మత్స్యకారులకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని వారికి అధిన ప్రాధాన్యత కల్పించాలన్నారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ పీఎం స్వానిధి లబ్ధిదారులకు రెండో దశలో వంద శాతం లక్ష్యాన్ని సాధించాలన్నారు. నాబార్డు చంద్రశేఖర్ మాట్లాడుతూ కొత్త పథకాలు, పీఎఫ్‌వో, ఏఐఎఫ్ వినియోగించుకోవాలన్నారు. హరికృష్ణ మాట్లాడుతూ తప్పనిసరిగా ఆర్థిక సంవత్సరంలో లక్ష్యాలు పూర్తి చేస్తామన్నారు. ఎల్‌డిఎం శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ అతిథుల సూచనల మేరకు బ్యాంకర్స్‌తో వర్క్‌షాపు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణితో పాటు నాబార్డు డీడీఎం చంద్రశేఖర్, ఆర్‌బిఐ అధికారి ఆలిబాబా, ఎల్‌డీఎం శ్రీనివాసరావు, ఎస్‌బిఐ హరికృష్ణ, డీఆర్వో ప్రాజెక్టు అధికారి శ్రీనివాస్‌కుమార్,జిల్లా బ్యాంక్ అధికారులు సంబందిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## వృత్తిపరమైన సవాళ్లను అధిగమించాలి

- అడిషనల్ డిజిపి వై.నాగిరెడ్డి

**కరీంనగర్ క్రైం, ప్రభాతవార్త:** వృత్తిపరమైన సవాళ్లను ఎదుర్కొనేందుకు పోలీసులు సిద్దంగా ఉండాలని అడిషనల్ డిజిపి నాగిరెడ్డి అన్నారు. కరీంనగర్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. శుక్రవారం కరీంనగర్‌లోని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. అడిషనల్ డిసిపి శ్రీనివాస్, ఏసిపి తుల శ్రీనివాస్‌రావులు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లోని వివిధ రికార్డులను తనిఖీ చేయడంతో పాటు పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి సవాళ్లు ఎదురైనా సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు మానసికంగా, శారీరకంగా సిద్దంగా ఉండాలని సూచించారు. శాంతి భద్రతల పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తుండాలని, వివిధ రకాల ఆందోళనల సంధర్బంగా పరిసర ప్రాంతాల్లోని పరిస్థితులను నిఘాల ఉంచాలన్నారు. అకస్మాత్తుగా రాళ్ల దాడులు జరిగిన సంధర్బాల్లో తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. వివిధ రకాల పని విభాగాల పనితీరును పరిశీలించారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. కార్యక్రమంలో సిపి సత్యనారాయణ, అడిషనల్ సిపి శ్రీనివాస్, ఏసిపి తుల శ్రీనివాస్‌రావు, ఇన్స్‌పెక్టర్ నటేష్‌లతో పాటు పలువురు పోలీసు అధికారులున్నారు.

## ఆశ్రమ పాఠశాలలపై చిన్నచూపు

(మొదటి పేజీ తరువాయి..)

ఒకవైపు ప్రభుత్వం దనికరాష్ట్రం దేనికి కొదవవుండదని చెబుత్నుప్పటికి అశ్రమగురుకులాలో మాత్రం తాగునీటికి ప్యాన్లకు కట్టగానే ఉంటున్నది.బాలికలఅశ్రమపాఠశాలల్లో సిసికెమేరాలు లేవు .అయితే నిరుపేదలు తమ పిల్లలను డబ్బులు పెట్టిప్రయివేటు స్కూళ్లకు పంపించలేని అపేదలు ప్రభుత్వం కల్పించే అశ్రమగురుకులాలకు పంపిస్తున్నారు. తమ పిల్లలు తమ లాగా కూలీలులుగా ఉండకుండా బాగా చదువుకుని ఉన్నతంగాఎదగాలనే తల్లిదండ్రులు గురుకులాలు దూరంగా ఉన్నా చదువుకోసం పిల్లలను అశ్రమపాఠశాలల్లో చేర్పించడం పిల్లలను వార్డెన్లు ఉపాద్యాయుల చేతుల్లో పెట్టి మీరే మా బిడ్డలను కంటికి రెప్పల్లా చూసుకోవాలని చెప్పడమేగాక కంట కన్నీరుపెట్టుకుని బరువుగానే పిల్లలనువదిలి ఇంటికి వస్తారు.ఇక బాద్యతఅంతా అశ్రమపాఠశాలోని ఉపాద్యాయులు వార్డెన్,మ్యాట్రిన్లదే అపై ప్రభుత్వఅదికారుల నిరంతరపర్యవేక్షణ ఉండాలి.కాని మహబూబాబాద్ జిల్లాలోని గిరిజన అశ్రమపాఠశాలల్లో మాత్రం ప్రభుత్వని బందనలు తుంగలో తొక్కబడుతున్నాయి.పాఠ శాలలు ప్రారంభమైన వారంరోజులకే సిరోల్‌లోని ఏకలవ్యగురుకులంలో ఉడకని అన్న నీళ్లచారు కలుషితమైన నీరు దీంతో 40మంది విద్యార్ధులకువాంతులువిరోచనాలు దీంతో అస్వస్థతకు గురైనవిషయం తెలిసింది అ సమయంలో గిరిజనమంత్రి సందర్శించి విద్యార్ధులతో మాట్లాడి బవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవద్దని హెచ్చరించగా ఏకలవ్యగురుకులంలో ఏలాంటి ఇబ్బంది రాకుండా చూస్తున్నారు కాని మరో అశ్రమగురుకులంలో ఏకంగా వానపాములు బల్లులు జెర్రులు అన్నంలో ఉండటం ఇంకా ఉడికిఉడకని అన్న నీళ్లచారు తాగటానికి నీరులేక రూముల్లో ప్యాన్లుకూడా లేవని సాక్షాత్తు జిల్లాకేంద్రంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంఎదురుగానే 940మంది బాలికలు ఉన్న అశ్రమవసతిగృహంలో జరుగుతున్నా ఎవ్వరూ పట్టించుకోలేదు.చివరికి బాలికలే అందోళనలు చేస్తేతప్పా స్పందించని పరిస్థితి.నేరుగా మంత్రి దయాకర్ రావు ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌లు స్వయంగా ఉడికిఉడకని కిచిడిని పరిశీంచారు యంపి కవితకూడా సందర్శించిన సమయంలో మురికి నీటితోఉన్న డ్రెనేజిని పరిశీలించారు అయితే 940పై చిలుకుఉన్న బాలికలకు తాగు నీరులేదు పడుకునే గదుల్లో ప్యాన్లులేని విషయాన్ని బాలికలు యంపి దృష్టికి తీసుకుని పోగా వెంటనే స్పందించింది యంపి తోపాటు టిఆర్ఎస్ నాయకులు మాజీమార్కెట్ కమిటిచైర్మన్ పర్కాలశ్రీనివాసరెడ్డి ముత్యంవెంకన్న కెఎస్ఎన్ రెడ్డిలు కూడాఉన్నారు . యంపి కెఎస్ఎన్ రెడ్డిని బోరువేయించాలని అదేవిదంగా ప్యాన్లుకూడా ఇప్పించాలని చెప్పడంతో కెఎస్ఎన్‌రెడ్డి తన సొంతఖర్చులతో బోరు ప్యాన్లను సమకూర్చాడు.మోటరుకు మాత్రం యంపి నిదులనుండి అందజేశారు.కూలీనాలీ చేసుకునే పిల్లలు అశ్రమపాఠశాలల్లో చదువులకోసం వస్తే కనీస సౌకర్యాలు కూడా అమలు చెయ్యకపోగా పెట్టె అన్నం కూడా ఉడికి ఉడకనిరీతిలో అమలు జరుతుంటే ఏమి చర్యలు తీసుకోవడంలేదు నెల రోజుల క్రితం ఈజిల్లాకేంద్రంలోని అశ్రమ పాఠశాలవార్డెన్‌ను సస్పెన్షన్ చేసి చేతులు దులుపుకున్నారే తప్ప ఈలాంటి ఘటనలు మరో హాస్టల్‌లో జరకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుకోకపోవడం వల్ల రెండు రోజులక్రితం గూడూరులోని గిరిజన సంక్షేమఅశ్రమపాఠశాలలో కూడా పాతతంతే కొనసాగింది ఉడకని అన్న నీళ్లచారు ఇదేమని ప్రశ్నిస్తే బెదిరింపులు టిసి ఇచ్చిపంపుతామని అనడం దీంతో దనికులు గాదు ప్రయివేట్ స్కూళ్లకుపోయి చదువుకునే అర్ధికస్తోమతలేని ఈ బలహీన వర్గాల పిల్లలపట్ల వార్డెన్లు వ్యవహరిస్తున్న తీరును అరికటాటల్సిన అదికారులు నిమ్మకునీరెత్తిన్నట్లుగా వ్యవహరించండం వల్లనే ఈ సమస్యలు.ఇద్దరు మంత్రులు స్వయంగా గురుకులాలను సందర్శించిన తర్వాతకూడా మార్పుజరగటంలేదంటే ఈ గిరిజన అశ్రమపాఠశాలల్లో చదువుతున్న ఈ ప్లిలల పక్షాన మాట్లాడేవారు ఎవ్వరూ లేరనేదైర్యమోఏమోగాని యదావిదిగానే అశ్రమపాఠశాలల్లో విద్యార్ధులు అవస్థలు పడుతున్నారు.దాదాపుగా బాలికలు ఉండే అశ్రమ గురుకులాల్లో తప్పనిసరిగా సిసికెమేరాలు ఉండాలి.అడపిల్లలకు అది రక్షణ కవచంగా ఉంటుంది కాని దనిక రాష్టంలో అదికూడా సాద్యంకావడంలేదు అందుకు గుడూరు అశ్రమగురులమే సజీవసాక్ష్యం ఏటిడిఎ పిఓ స్వయంగా వచ్చి బాలికలతో మాట్లాడుతున్న సమయంలో ఈ విషయం చెప్పడంతో సమకూర్చుతామని చెప్పారు.ఇక తాగునీటికి కటకటేఉన్న వాటర్‌ప్లాంట్ పనిచెయ్యడంలేదు.అందరూబాలికలే ఉండటంతో మహిళా వార్డెన్ఉండగా అమే బదులుఅమే భర్తెపెత్తనం చేస్తున్నాడ చివరికి విద్యార్ధులకు వండిపెట్టాల్సిన బియ్యంను వార్డెన్‌భర్త వార్డెన్ తమ్ముడు కలిసి రాత్రి పూటవచ్చి 20క్వింటాళ్ల బియ్యంను బయటకు తరలించారని పిల్లలుఅరోపించారు ఇక మెనూ కు సంబందించి కూడా అమలు లేదు జిల్లాకేంద్రంలోని అశ్రమపాఠశాలలో అదివారం మటన్ అమలుజరగలేదని చెబిదే గుడూరులో మాత్రంవారానికి ఒక్కసారిమాత్రమే కోడిగుడ్డు పండ్లు ఇస్తున్న విషయం ఎమ్మెల్యేతోపాటు అదికారులముందే చెప్పారు. మంత్రులు సదర్శించి ఛెచ్చరికలు జారిచేసినా ఏలాంటి ఫలితాలు కనిపంచడంలేదు.అయితే కొసమెరుపు ఏమిటంటే ఇక్కడ కూడా వార్డెన్‌ను సస్పెండ్ చేశారు.

# వరి పంట ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**చెన్నారావుపేట, ఆగస్టు 26, ప్రభాతవార్త**

వరిపంటను ధ్వంసం చేసిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని చెన్నారావుపేట గ్రామానికి చెందిన చెలుకలపల్లి రాజు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. గ్రామ సమీపంలో గత 8 సంవత్సరాల క్రితం తమ బందువుల ద్వారా పంట పొలాలన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఇట్టి భూమిలో తనకు వాటా రావాలని ఇదే గ్రామానికి చెందిన నర్సింహస్వామి పలుమార్లు ఇబ్బందులకు గురి చేశాడన్నారు. గతంలో పంట పొలాన్ని యంత్రాలతో ధ్వంసం చేశాడన్నారు. పోలీసులకు సైతం ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. కాగా అట్టి భూమిలో తాను అటు వరి పొలాన్ని వేయడం జరిగిందన్నారు. సదరు వ్యక్తి కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులతో కలిసి ఈ నెల 24 రాత్రిపూట గడ్డిమందు పిచికారి చేశారన్నారు. దీంతో ఏపుగా పెరుగుతున్న పంట పొలం ఎండిపోయిందన్నారు. దీంతో తనకు రూపాయలు 45వేల నష్టం వాటిల్లిందన్నారు. పంట ధ్వంసం చేయడమే కాక బెదిరింపులకు పాల్పడతున్నారన్నారు. వీరిపై సమగ్ర విచారణ చేసి బాధ్యులపై కేసులు నమోదు చేసి తగు న్యాయం చేయాలని పేర్కొన్నారు.





# కాంగ్రెస్ పార్టీ ఓబీసీ మండల కమిటీ నియామకం

**నర్సంపేట, ఆగస్టు 26, ప్రభాతవార్త**

నర్సంపేట మండల కాంగ్రెస్ పార్టీ ఓబీసీ కమిటీని ఏఐసీసీ సభ్యులు నర్సంపేట మాజీ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీ ఓబీసీ రాష్ట్ర అధ్యక్షులు నూతి శ్రీకాంత్ గౌడ్ ఆదేశాల మేరకు శుక్రవారం నర్సంపేట పట్టణంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి చేతుల మీదుగా నర్సంపేట ఓబీసీ మండల అధ్యక్షునిగా భాషబోయిన శీను, ఉపాధ్యాక్షులుగా తండ శ్రీధర్, ఇండ్ల రమేష్, ప్రధాన కార్యదర్శులుగా నిమ్మల శ్రీనివాస్, గుళ్ళ ప్రదీప్, సహాయ కార్యదర్శిగా గడ్డం వేణుగోపాల్, కోశాధికారిగా గన్నోజు రవీందర్ చారి, కార్యవర్గ సభ్యులుగా గడ్డం సారంగంలను నియామిస్తూ నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండం రామానంద్, నర్సంపేట నియోజక వర్గ కన్వీనర్ తక్కళ్ళపల్లి రవీందర్ రావు, నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్ కౌన్సిలర్లు ఎలకంటి విజయ్ ఉమార్, ములకల వినోద సాంబయ్య, ముగ్దపురం ఎంపీటీసీ సభ్యులు చీకటి స్వరూప, ఒదయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనె పద్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోరె నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# దళిత బంధు గ్రౌండింగ్ పనులను పర్యవేక్షించాలి

## సాంఘీక సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి విజయ్‌కుమార్

**హన్మకొండ, ప్రభాతవార్తప్రతినిధి:**

దళిత బంధు ద్వారా లబ్ధిదారులు ఎంచుకున్న పథకం అమలు పర్యవేక్షించాని సాంఘీక సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం హన్మకొండ కలెక్టర్ కార్యాల మిని సమావేశ మందిరంలో దళితబంధు పథకం రాష్ట్ర సలహాదారు లక్ష్మారెడ్డి జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతులతో కలిసి లబ్ధిదారులకు లాభసాటి వ్యాపారం కోసం దళిత్ ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీస్ ప్రతినిధులు, సెర్ప్‌ప్రతినిధులు, వివిధ రంగాలలో లాభాలు ఆర్జించే వ్యాపారంపై పవర్ ప్లాంట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళితబంధు పథకం అన్నారు. వారు ఎంచుకున్న పథకం అమలు లాభసాటి వ్యాపారం కోసం అధికారులు, లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని కోరారు. వివిధ శాఖల ద్వారా లబ్ధిదారులకు యూనిట్లు, పథకాలు, నుండి అధిక లాభాలు ఆర్జించే వ్యాపార నిర్వాహణ చూడాలని సుమారు 1500ల యూనిట్లలో లబ్ధిదారులకు కేవలం ట్రాన్స్‌ఫర్ట్ కాకుండా ఇతర లాభసాటి వ్యాపారలపై దృష్టిపెట్టే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో దళితబంధు పథకం రాష్ట్ర సలహాదారు లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతులతో పాటు డిక్కి సంస్థ ప్రతినిధులు, ఎస్సీ కార్పొరేషన్, ఈడీ మాధవిలత, దళితబంధు ప్రత్యేక అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# సంతోషిమాత గుడిముందు భిక్షాటకులకు చీరల పంపిణీ



**జనగామ, ఆగస్టు26, ప్రభాతవార్త:**

కానుకలతో గుడిముందు బారులు తీరే కన్నా గుడిముందు ధీనంగా అడుక్కునే వారికి చిరుసాయం చేయడమే మిన్న అని భావించిన జనగామకు చెందిన ఉపాధ్యాయుని, కవయిత్రి కె.జగదీశ్వరి జనగామలో గురువారం సంతోషిమాత గుడిముందు ఉన్న భిక్షాటకులకు చీరలు పంపిణీచేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టువస్త్రాలు సమర్పించడమే కాకుండా చిన్న నూలుపోగు పేదలకు అందించినట్లయితే దేవుడు సంతోషపడుతారని అన్నారు. వజ్రాల హారాలు, పట్టువస్త్రాలు ధరించి భక్తుల సేవలందుకొని ఆ భగవంతునికి అన్ని కానుకలు సమర్పిస్తున్నామని, చంద్రునికో నూలుపోగులా ఎవరికి ఎంత శక్తి ఉంటే అంత సహాయం పేదలకు చేస్తే భగవంతుడు ఖచ్చితంగా సంతోషిస్తారని కె.జగదీశ్వరి ఆశాభావం వ్యక్తంచేశారు.

# ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్స్‌కి తెరాస ప్రభుత్వం అండగా ఉంటుంది

## తెరాస రాష్ట్రనాయకుడు సెవెల్లి సంపత్

**జనగామ టౌన్, ఆగస్టు26, ప్రభాతవార్త:**

జనగామ జిల్లాకేంద్రంలో ఏర్పాటుచేసిన జనగామ జిల్లా ఎలక్ట్రీషియన్ అండ్ ప్లంబర్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారానికి టీఆర్ఎస్ రాష్ట్రనాయకులు సెవెల్లి సంపత్ హాజరైన నూతనంగా ప్రమాణ స్వీకరాం చేసిన కమిటీకి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్స్ కష్టజీవులని, వారికి ప్రభుత్వం సహాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జనగామ జిల్లాలో వారి భవన ఏర్పాటుకు తనవంతు కృషిచేస్తానని తెలిపారు. ఈసంరదర్భంగా కమిటీ సభ్యులను సెవెల్లి సంపత్ శాలువాతో సత్కరించారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ సెవెల్లి సంపత్ ఎన్నో ఒడిదుడుకులను అధిగమించి పేదకుటుంబం నుంచి రాష్ట్రనాయకుడిగా ఎదిగి తమకు అండగా నిలబడడం ఎంతో సంతోషకరమని అభినందనలు తెలియచేశారు.



# నేరాలు-దారుణాలు

# ప్రయాణికులు ప్రైవేటు వాహనాల్లో వెళితే ప్రమాధాలు



**దుగ్గొండి, ఆగస్టు 26, ప్రభాతవార్త**

ప్రయాణికులు ప్రైవేటు వాహనాల్లో వెళితే ప్రమాధాలు జరుగుతాయని నర్సంపేట ఆర్టీసి డిపో మేనేజర్ బాబునాయక్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం నర్సంపేట డిపో ఆధ్వర్యంలో ప్రయాణికులకు అవగాహన సదస్సు నిర్వమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులు క్షేమంగా గమ్యం చేరాలంటే బస్సులో వెళ్లాలన్నారు. అనంతరం పరకాలకు, హన్మకొండకు వెములవాడకు ముద్దునూరు గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరారు. మండల ప్రజలు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. గ్రామాలకు బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించి ప్రజలను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి.విచారి, ఎస్‌డిఐ బాబు, సెక్రటరి హెడ్‌రెడ్డి, అసిస్టెంట్ క్లర్క్ శ్రీనివాస్, కండక్టర్ పర్లపల్లి కృష్ణ పాల్గొన్నారు.

# బహిరంగ మలమూత్ర విసర్జన చేయవద్దు



**దుగ్గొండి, ఆగస్టు 26, ప్రభాతవార్త**

బహిరంగ మలమూత్ర విసర్జన చేస్తే ప్రజలు అనారోగ్య భారిన పడుతారని అధికారి ఫర్వీనాకైజర్ అన్నారు. మండలంలోని గిర్నిబావి, పీజితండా గ్రామాల్లో శుక్రవారం స్వచ్‌భారత్ మిషన్ గ్రామీన్ ఓడీఎఫ్ ఎఫ్‌బిఎం(జీ) పథకంలో భాగంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మరుగుదొడ్లను వాడుతున్నారా లేదా వివరాలు అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్లు ఉపయోగంలో ఉందా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. బహిరంగ మలమూత్ర విసర్జన చేస్తే అనారోగ్యాల భారీన పడుతారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, వైనాల రాజు, శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను మర్యాదపూర్వకంగా

# కలిసిన అట్రాసిటి కమిటీ

**చెన్నారావుపేట, ఆగస్టు 26, ప్రభాతవార్త**

వరంగల్ జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దళిత రత్న నమిడ్ల చిన్న స్వామి నూతనంగా ఎన్నికైన సందర్భంగా చెన్నారావుపేట మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బన్సీలాల్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు.ఆయన వెంట టిఎస్ఎంఆర్‌పిఎస్ నర్సంపేట పార్లమెంట్ ఇంచార్జి వడ్డారి కుమారస్వామి, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పసునూరి యాకుబ్, జిల్లా ఉపాధ్యక్షులు బర్లస్వామి, చెన్నారావుపేట మండల అధ్యక్షుడు ఆకులపల్లి ఉప్పలయ్య, గ్రామ అధ్యక్షుడు పైస సారంగం, ఉపాధ్యక్షులు పందిర్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.






## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**రాయపర్తి, ఆగస్టు 25, ప్రభాతవార్త**

మండలంలోని బురహాన్‌పల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన దొమ్మటి వెంకన్న కుటుంబానికి కౌడిన్య యూత్ ఆధ్వర్యంలో 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌడిన్య యూత్ అధ్యక్షుడు బండ్లగూడెం బాలరాజు, కౌండిన్యయూత్ సభ్యులు పాల్గొన్నారు.

## గోరుగుట్టతండాలో పంటల పరిశీలన



**పర్వతగిరి, ఆగస్టు 25, ప్రభాతవార్త**

మండలంలోని గోరుగుట్టతండా గ్రామం ఆధ్వర్యంలో ప్రజ్వల్ ఎఫ్‌పీసీఎస్ నిర్వహిస్తున్న డబ్ల్యూడబ్ల్యూఎఫ్–బీసీఐ ప్రాజెక్టులో భాగంగా రైతులకు పత్తి ఉత్తమ యాజమాన్య పద్ధతులలో భాగంగా పత్తి పంటను రైతులతో కలిసి పరిశీలించడం అందులో ముఖ్యంగా శత్రు పురుగులు, మిత్రులు పురుగులపై అవగాహన కల్పించారు. అత్యంత విషపూరితమైన పురుగు మందులు వాడకూడదని దానివల్ల రైతులకు ఆరోగ్య సమస్యలు వస్తాయి అదేవిధంగా పర్యావరణం దెబ్బతింటుంది కాబటి రైతులందరు అత్యంత విషపూరితమైన పురుగు మందులు వాడకూడదని గ్రామంలోని ర్యాలీ నిర్వహించారు కాళీ పురుగు మందు డబ్బాలను డంపింగ్ యార్డులో వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోరుగుట్ల తండా సర్పంచ్ నవజీవన్ సేంద్రీయ సొసైటి చైర్మన బానోతు వెంకన్న,పియు మేనేజర్ శ్రీధర్, కార్యకర్తలు వెంకన న్న, వేణు, శ్రీనివాస్, మమత, వెంకటలక్ష్మి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పాపన్నగౌడ్ చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి

**పెనుబల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త :**

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని, పాపన్న గౌడ్ జయంతి వేడుకలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని గౌడ సంఘం నాయకులు పేర్కొన్నారు. మండల పరిధిలోని వియం. బంజర్ గ్రామంలోని సప్తపది గార్డెన్స్‌లో గురువారం ఏర్పాటు చేసిన మండల గౌడ సంఘం సమావేశంలో గౌడ కులస్థులు ఎదుర్కొంటున్న సమస్యలను, పరిష్కరించే దిశగా ఏం చేయాలో కమిటి సభ్యులు చర్చించుకున్నారు.

ఈ సందర్భంగా చలమాల విఠల్ గౌడ్ మాట్లాడుతూ గౌడ కులంలో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారిని గుర్తించి అర్హులైన వారందరికీ వెంటనే గౌడ బంధ్‌ను ప్రకటించి, ఇంటికి రూ. 10 లక్షల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, సెక్రటరి చీపి వెంకటేశ్వరరావు, ఎంపిటిసి వంగా ఝాన్సీ నిరంజన్ గౌడ్, గౌడ పెద్దలు వేమన నరసింహారావు, వంగా గిరిజాపతి, చలమాల విఠల్‌రావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, మల్లెల శ్రీనివాసరావు, తల్లాడ వెంకన్నగౌడ్, బండి రాఘవులు, తీగల వెంకటేశ్వరరావు, పరసా చెన్నారావు, వంగా చంద్రశేఖర్, మరీదు చంద్రశేఖర్, గోదా శ్రీనివాసరావు, పెనుబల్లి మండల గోడ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణి చేసిన ఎమ్మెల్యే చల్లా



**పరకాల, ఆగస్టు 25, ప్రభాతవార్త**

కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు నిరుపేదలకు వరంగా మారాయని పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. పరకాల, మున్సిపాలిటి, ఆత్మకూరు, దామెర నడికూడ మండలాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు హన్మకొండలోని ఆయన నివాసంలో పంపిణి చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన మామీల ప్రకారమే ఆసరా పింఛన్ రైతుల కొరకు రైతుబంధు, రైతు భీమా 24 గంటల కరెంటు, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఎన్నో సంక్షమ్ర పథకాలు ప్రవేశపెట్టారన్నారు. గతంలో ఆడపిల్ల పెళ్లి చేయాలంటే పెద్ద వ్యాపారస్తులతో అప్పు చేసి పెళ్లి చేయాల్సిన పరిస్థితి ఉండేదని, నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక కేసీఆర్ దూర దృష్టితో ఆలోచించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఆడపిల్లలకు అన్ని వర్గాల ప్రజలకు అన్నగా అండగా ఉంటానని కళ్యాణలక్ష్మి రూపంలో మొదటి యాభైవేల నుంచి నేడు లక్షనూట పదహార్లు అందజేసి ఇవ్వడం ఆడపడుచుకు అండగా పెద్దన్నగా నిలిచారని పేర్కొన్నారు. రైతు కోసం రైతుబంధు, రైతుబీమా, రైతు వేదిక నిర్మాణం చేశామన్నారు తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరు సంతోషంగా సుఖ సంతోషాలతో ఉండాలని సీఎం కోరిక అని తెలిపారు. మహిళలు ఈ కళ్యాణలక్ష్మి డబ్బులను వృదా చేయకుండా అవసరానికి వినియోగించుకోవాల కోరారు. ఈ కార్యక్రమంలో మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మమాసభలు విజయవంతం చేయండి

**పరకాల, ఆగస్టు 25,ప్రభాతవార్త**

హన్మకొండ నగరంలో ఈ నెల 28, 29, 30వ తేదిల్లో జరుగనున్న భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని గుడిసెవాసుల సంఘం మహిళా అధ్యక్షురాలు మాదాసిఉమా కోరారు. పరకాల పట్టణంలోని మాదారం శివారు కారల్ మార్ క్స కాలనీలో గుడిసె వాసులతో కలిసి గోడ పత్రికను ఆవిష్కరించారు. మహాసభలకు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదంచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుడిసె వాసులు,మహిళలు పాల్గొన్నారు.



## కన్నుల పండువగా శివపార్వతుల కళ్యాణం

**పరకాల, ఆగస్టు 25, ప్రభాతవార్త**

పట్టణంలోని శ్రీభవాని కుంకుమేశ్వరస్వామి దేవాలయంలో శివపార్వతుల కల్యాణం గురువారం మాసశివరాత్రి సందర్భంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు కోమాళ్లపల్లి సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో మేళతాళాలు, మంత్రోచ్చరణల నడుమ శాస్త్రోక్తంగా స్వామివారి కళ్యాణ నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కళ్యాణాన్ని తిలకించారు. భక్తులను ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు, అర్చకులు నాగభూషణశర్మ, ఏవో వెంకటయ్య, భక్తులు పాల్గొన్నారు.



## బీసీ కులగణన చేపట్టాలి

### రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వరికెల కిషన్‌రావు

**పరకాల, ఆగస్టు 25, ప్రభాతవార్త**

కేంద్రమే అధికారికంగా కుల గణన పేరి బీసి జనగణ చేపట్టాల బీసి సంక్షేమ సంఘం రైతు విభాగం రాష్ట్రఅధ్యక్షుడు వరికెల కిషన్‌రావు డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ భారత దేశంలో కులగణనకు 131 ఏళ్ల ఘన చరిత్ర ఉందని, 1931లో చివ సారిగా అప్పటి బ్రిటీష్ ప్రభుత్వం కులగణన జరిపిందన్నారు. 1941లో జరిపి లెక్కలలో కులాల సమాచారంతో పాటు జనాభా లెక్కలు సేకరించినప్పటికి రెండో ప్రపంచయుద్ధం కారణంగా కులాల సమాచారాన్ని క్రోడీకరించడం సాధ్యం కాలేదన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగా జనాభ లెక్కల అంశం కేంద్ర జాబితాలో చేర్చడం వల్ల కేంద్రమే అధికారికంగా జనాభ కమీషన్ ద్వారా జనాభ లెక్కలు సేకరించాలన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటి సారి 1951లో చేపట్టడం కుల గణన చేపట్టిందన్నారు. అప్పటి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వలన కేవల ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు సంబందించిన కులాలను మాత్రమే జనగణనలో చేర్చి బీసీలను జనరల్ కేటగిరి కింద లెక్కించాలని నిర్ణయం తీసుకోవడం వల్ల అప్పటి నుండి ఇప్పటి వరకు బీసీ జనాభ లెక్కలు ఎవరికి అందుబాటులో లేకుండా పోయాయని అన్నారు. బీసీలకు రిజర్వేషన్లు ఇతర సదుపాయాలు కల్పించాలని జనాభ లెక్కలలో జనగణన చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ కుల గణన చేపట్టి బీసీలకు రావాల్సిన ఫలాలను అందించాల కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




## విద్యుత్ సదుపాయం పనులను పరిశీలించిన ఎంపీడీవో

**కామేపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం ముచ్చర్లలో రెండు పడక గదుల ఇండ్ల





సముదాయం వద్ద గురువారం నిర్వహించిన విద్యుత్ సదుపాయం పనులను ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, స్థానిక సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ పరిశీలించారు. అనంతరం వైద్య సిబ్బంది చేపట్టిన ఇంటింటా జ్వర సర్వేలో పాల్గొన్నారు. కాగా వైద్యసిబ్బంది ప్రజలు, రోగుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. జ్వరాల భారీన పడిన వారి నుండి రక్తనమూనాలను సేకరించారు. ఆరోగ్య పరీక్షలు చేశారు. ఆరోగ్య పరమైన సలహాలు, సూచనలు చేశారు. మందులను పంపిణీ చేశారు. ఎఎన్‌ఎం చంద్రిక, ఎఎన్‌ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



**వైరా, ఆగస్ట్ 25, ప్రభాతవార్త:**

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ చేతుల మీదుగా 51మంది లబ్దిదారులకు రూ.15లక్షల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రజలకు వైద్యసేవలు ముఖ్యమంత్రి కెసిఆర్ అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, వైరా ఎంపిపి వేల్పుల పావని, జెడ్పిటిసి నంబూరి కనకదురనగ, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, మార్కెట్ చైర్మన్ బిడికె. రత్నం, బాణాల వెంకటేశ్వరరావు, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్‌మమ్మద్, కొణిజర్ల ఎంపిపి గోసు మధు, చిరంజీవి, పోట్ల శ్రీనివాసరావవు, ఫణితి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరు దయా, సేవాగుణం కలిగి ఉండాలి

**నయీంనగర్, ఆగష్టు 26, ప్రభాతవార్త:**
హన్మకొండ బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో మదర్‌ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ రంగాలకు చెందిన 150మదికి వివిధ రకాల అవార్డులతో ఘనంగా సన్మానించారు. ముందుగా మదర్‌థెరిసా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మదర్‌థెరిసా జయంతి ఆగస్టు 27సందర్భంగా కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రతువిమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ ప్రార్థించే పెదవులకన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే మాటలను నిజంచేస్తూ ఎంతోమందికి ఎనలేని సేవచేసిన వారున్నారన్నారు. మదర్‌ఫౌండేషన్ స్థాపించి గత కొన్ని సంవత్సరాల నుంచి కొన్ని వేలమందికి అవార్డులుఇస్తూ ఎనలేని కృషిచేస్తున్న వ్యక్తి మదర్‌ఫౌండేషన్ అధ్యక్షుడు మోటె చిరంజీవి అని ఈసందర్భంగా ఫౌండేషన్ కార్యకర్తలను అభినందించారు. కుడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్ మాట్లాడుతూ విభిన్నరంగాల్లో అనగా రచయితలు, కవులు, ప్రభుత్వ, ప్రభుత్వేతర ఉద్యోగులు, నర్సులు, ఆశావర్కర్లు, డాక్టర్లు, యాక్టర్లు రైతులు ఇలా చాలామందికి అవార్డులు ఇస్తున్నటువంటి మదర్‌ఫౌండేషన్ ఇంతపెద్దఎత్తున కార్యక్రమాలు చేయడం గర్వకారణం అని, ప్రభుత్వం తరుపున అందాల్సిన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ప్రొఫెసర్ వెంకయ్య మాట్లాడుతూ మహామహా యోదను యోధులు ఈ కార్యక్రమంలో ఉన్నారని, మదర్‌థెరిస్సా స్ఫూర్తితో చాలా కార్యక్రమాలు చేస్తున్నారని, కరోనా సమయంలో కాకతీయ విశ్వవిద్యాలయంలో కొన్నివేల మాస్కులు మదర్ ఫౌండేషన్ అధ్యక్షుడు చిరంజీవి అందచేశారన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఆస్నాల శ్రీనివాస్,ప్రముఖ నృత్యకారిణి డాక్టర్ ఏకవీర వీరేష్‌యాదవ్, వర్ధమాన గాయని శైలజ, దర్శకులు దామోదర్, వైద్యకన్వీనర్ డాక్టర్ పాంచాల్‌రాయ్, సామాజికవేత్త తుమ్మ అమరేష్, డాక్టర్ పరికిపండ్ల అశోక్‌తోపాటు 150మంది అవార్డు గ్రహీతలు తదితరులు పాల్గొన్నారు.









## డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్‌కు సేవారత్న అవార్డు



**ఎడ్యుకేషన్ కేయూ, ఆగష్టు 26, ప్రభాతవార్త:**
మదర్ థెరిస్సా పుట్టినరోజు సందర్భంగా మదర్‌ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరంగల్‌ప్రెస్‌క్లబ్‌లో జరిగిన అవార్డు ప్రధాన ఉత్సవంలో డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్‌కు సేవారత్న అవార్డు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూడా చెర్మన్ సుందర్రాజు, నాగుర్ల వెంకటేశ్వర్లు, రైతువిమోచన కమిషన్ చైర్మన్, ప్రొఫెసర్ వెంకయ్య, మదర్ ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు చిరంజీవి పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో ప్రతీ ఒక్కరు కంకణబద్ధులై ఉండాలి



**శాయంపేట, ఆగష్టు 26, ప్రభాతవార్త:**
మండలంలోని సాధనపల్లి, కొత్తగట్టు సింగారం, కొప్పుల గ్రామాలలో ప్రజ్వల్ ఎఫ్‌పీసీఎల్ నిర్వహిస్తున్న డబ్ల్యుడబ్ల్యు ఎఫ్, బీసీఐ ప్రాజెక్టులలో భాగంగా శుక్రవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆగ్రోఫారెస్ట్ అసిస్టెంట్ మేనేజర్ షేక్‌గౌస్ మాట్లాడుతూ రైతులు ఇప్పుడున్న పరిస్థితుల్లో విచ్చలవిడిగా పురుగుమందులను పిచికారి చేసి ఆర్థికంగా నష్టపోతున్నారని, విషపూరితమైన పురుగుమందుల వాడకం వల్ల ఆరోగ్యసమస్యలతోపాటు పర్యావరణం దెబ్బతింటుందన్నారు. పురుగుమందు డబ్బాలను డంపింగ్‌యార్డులో వేయాలని సూచించారు. అలాగే 14సంవత్సరాల లోపు బాలలతో పత్తిచేనులో పనిచేయించడం నిషేధమని, బాలకార్మిక చట్టాలు అమలులో ఉన్నందున ఎవరైనా బాలకార్మికులతో పనిచేయిస్తే జరిమానాతోపాటు జైలు శిక్ష అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో వర్షిని, గ్రామ రైతులు జంగా సమ్మయ్య, దేవేందర్, హరిచందర్, కట్లరాజు, వెంకటేశ్, ముద్దంరాజు, డి.రవిచంరద, సునీల్, వంశీ, భానుమతి, కల్పన, మహేందర్ పాల్గొన్నారు.

## ఓఎస్డీగా బాధ్యతలు స్వీకరించిన అడిషనల్ ఎస్పీ సాయిమనోహర్

**కొత్తగూడెం క్రైం, ఆగష్టు 26 – ప్రభాతవార్త:**



తెలంగాణ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కొత్తగూడెం ఓఎస్డీగా టి.సాయిమనోహర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్‌ని మర్యాద పూర్వకంగా కలిశారు. వరంగల్ జిల్లాకు చెందిన సాయి మనోహర్ 1996 బ్యాచ్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా భర్తీ అయి అనంతరం 2007లో ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొందారు. కరీంనగర్ జిల్లాలో పలు పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వర్తించారు. 2013లో డీఎస్పీగా ప్రమోషన్ పొంది హైదరాబాద్, మహబూబ్ నగర్ జిల్లాలో పనిచేశారు. ఇటీవల అడిషనల్ ఎస్పీగా పదోన్నతి పొంది తెలంగాణ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కొత్తగూడెం ఓఎస్డీగా శుక్రవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు.

## పలుకుటుంబాలకు గండ్రసత్యనారాయణ రావు పరామర్శ



**శాయంపేట, ఆగష్టు 26, ప్రభాతవార్త:**
మండలంలోని మైలారం గ్రామంలో ఇటీవల మరణించిన నూనె ఆదిరెడ్డి, పెద్దకొడెపాక గ్రామంలో కోగిల సమ్మయ్య, కొత్త ఎల్లమ్మలు ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందగా విషయం తెలుసుకుని శుక్రవారం వారికుటుంబ సభ్యులను భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు పరామర్శించారు. కార్యక్రమంలో దూదిపాల బుచ్చిరెడ్డి, కోగిల జగన్, రేణుకుంట్ల తిరుపతి, పైండ్ల చంద్రమౌళి, కోగిల చంద్రమౌళి, మంద రత్నాకర్, కోగిలరవి వర్మ ఉన్నారు.

## బాసర త్రిపుల్ ఐటీకి ఎంపికైన పెద్దకొడపాక విద్యార్థులు





**శాయంపేట, ఆగష్టు 26, ప్రభాతవార్త:**
మండలకేంద్రంలోని పెద్దకొడపాక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చెక్క స్రవంతి, అట్లూరి పీటర్సన్, పెయిండ్ల ప్రవల్లిక బాసర త్రిపుల్ ఐటీలో సీటు సాధించారు. శుక్రవారం విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ ఘనంగా సన్మానించారు. పెద్దకొడెపాక ఇంగ్లీష్‌మీడియం ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం అనురాధ తెలిపారు.



## నేడు టీఎస్ ఐసెట్ ఫలితాలు

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగష్టు 26, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ఐసెట్ ఫలితాలను తెలంగాణ రాష్ట్ర ఉన్నతవిద్యామండలి చైర్మన్ ఆచార్య లింబాద్రి కాకయతీ యూనివర్శిటి ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ఆచార్య బైరి వెంకట్రామిరెడ్డి కలిసి కామర్స్, బిజినెస్ మేనేజ్‌మెంట్ సెమినార్‌హాల్‌లో మధ్యాహ్నం మూడుగంటలకు ఫలితాలను విడుదల చేస్తామని టీఎస్ ఐసెట్ కన్వీనర్ ఆచార్య కె.రాజిరెడ్డి శుక్రవారం ఒకప్రకటనలో తెలిపారు.

## డాక్టర్ చిర్రరాజుగౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన గోపా కమిటీ



**నయీంనగర్, ఆగష్టు 26, ప్రభాతవార్త:**
తెలుగువిభాగం నూతన శాఖాధిపతిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా చిర్ర రాజుగౌడ్‌కు హన్మకొండ జిల్లా గోపా కమిటీ పక్షాన హార్థిక శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గోపా రాష్ట్ర కార్యదర్శి కోల రాజేష్‌గౌడ్ మాట్లాడుతూ కాకతీయ విశ్వవిద్యాలయంలో తెలంగాణ భావజాప్తికోసం క్రియాశీల పాత్ర పోషించిన ఎన్నో పోలీస్‌కేసులు, జైలుపాలైన వ్యక్తి, తెలంగాణ ఉద్యమంలో ముందుండి కొట్లాడిన నికర్షణ తెలంగాణ ఉద్యమనేత చిర్ర రాజుగౌడ్ మున్ముందు మరిన్ని పదవులు అలంకరించాలని కోరారు. కార్యక్రమంలోగోపా జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లిసురేష్, సుధాకర్‌గౌడ్, తాళ్లపల్లి ప్రకాష్, బత్తిని రమేష్, సాంబయ్య, మొగులయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేయూ స్నాతకోత్సవ కమిటీల బాధ్యులకు కృతజ్ఞతలు

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగష్టు 26, ప్రభాతవార్త:**
కేయూ ఉపకులపతి 22వ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో పాల్గొనడానికి ఏర్పాటుచేసిన వివిధ కమిటీల బాధ్యులకు, ఉద్యోగులకు, విద్యార్థులకు, పౌరసమాజానికి, పత్రిక విలేకరులకు వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ హృదయపూర్వక అభినందనలు తెలియచేశారు. అలాగే నేడు కేయూ సెనెట్‌హాల్‌లో గౌరవ ఛాన్సలర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ ముఖ్య అతిథి ఆచార్య సందీప్‌వర్మ పాల్గొన్న 22వ స్నాతకోత్సవం విజయవంతంగా ముగిసిన నేపథ్యంలో విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో ప్రశంసా పూర్వక సమావేశంను ఈనెల 27(శనివారం) ఉదయం 11గంటలకు ఏర్పాటు చేశారు. వీసీ ఆచార్య తాటికొండ రమేష్ పాల్గొను ఈ సమావేశంలో బోధన బోధనేతర ఉద్యోగులు పాల్గొనాలని రిజిస్ట్రార్ ఆచార్య బి.వెంకట్రామరెడ్డి ఒకప్రకటనలో తెలిపారు.

# నర్సంపేట వార్త

## దక్షిణ భారతదేశ తొలి బహుజన రాజ్యస్థాపకుడు సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్

### విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**నర్సంపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త**

దక్షిణ భారతదేశ తొలి బహుజన రాజ్యస్థాపకుడు, భారతమాత ముద్దుబిడ్డ సర్దార్ సరా వ్వయి పాపన్నగౌడ్మహారాజ్ అని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. గురువారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఎమ్మెల్యే పెద్ది గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ మహరాజ్ విగ్రహాన్ని నర్సంపేటలో ఆవిష్కరించడం పట్ల ఎంతో సంతోషంగా ఉందన్నారు. గతంలో గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ భావన నిర్మాణం కోసం రూ.50లక్షల ప్రకటించగా కోర్టు స్టే కారణంగా నిధులు నిలిచిపోవడం జరిగిందని వాటికి మరో రూ.50లక్షలు నిధులు కలిపి మొత్తంగా కోటి రూపాయల నిధులతో గౌడ సంఘం కమ్యూనిటి హాల్(ఫంక్షన్‌హాల్) భవనాన్ని నిర్మిస్తానని తెలిపారు. రాజకీయాలకతీతంగా గౌడ కార్మిక సోదరులకు ఎల్లవేళలా అండగా ఉంటానని, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని గౌడ కార్మిక సోదరులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మోకుదెబ్బ జాతీయ అధ్యక్షుడు అమరవేని నర్సయ్యగౌడ్,చైర్మన్ గుంటి రజిని కిషన్, ఎఐసిసి ఓబీసీ సెల్ జాతీయ కోఆర్డినేటర్ కత్తి వెంకటస్వామిగౌడ్, స్థానిక ఆర్డీవో పవన్‌కుమార్, తహసీల్దార్ రామ్మూర్తి, ఏసిపి సంపత్‌రావు, కమీషనర్ వెంకటస్వామి, సిఐ పులి రమేష్‌గౌడ్, ఎక్సైజ్ సీఐ రాజనమ్మయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకటరెడ్డి, మాజీ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణగౌడ్, పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు గిరిగాని సాంబయ్యగౌడ్, కార్యదర్శి తాళ్లపెల్లి కుమారస్వామిగౌడ్, పాపన్న విగ్రహ కమిటీ అద్యక్షులు సోల్తి సారయ్యగౌడ్, కార్యదర్శి అనంతుల రమేష్‌గౌడ్, కోశాధికారి ఊడ్గుల శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు స్థానిక కౌన్సిలర్లు,వివిధ మండలాలకు చెందిన గౌడ ప్రజాప్రతినిధులు, గీతా కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## గిరిజన విద్యార్థులకు గురుకుల కళాశాల పాఠశాలలో సీట్లు

**నర్సంపేట, ఆగస్టు 25,ప్రభాతవార్త**



తెలంగాణ గిరిజన గురుకుల కళాశాల, పాఠశాలలో ఖాళీగా ఉన్న సీట్లను గిరిజన విద్యార్థులు మాత్రమే ప్రవేశపరీక్షతో నిమిత్తం లేకుండా దరఖాస్తు తీసుకోబడునని తెలంగాణగిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ మాలోతు సాగర్ ఒక ప్రకటలో తెలిపారు. ఎంపిసిలో 22, బిపిసిలో 26 కలవని ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఒరిజనల్ సర్టిఫికేట్స్‌తో పాటు జతల జరాక్స్ పత్రాలు, నాలుగు పాస్ ఫోటోలు ఈ నెల 27వ తేది శనివారం రోజున రామకృష్ణ కళాశాల యందు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## ఇంటింటికి సర్వే చేయాలి



**దుగ్గొండి, ఆగస్టు 25, ప్రభాతవార్త**

ఇంటింటికి సర్వే చేయాలని ఎంపిడివో కృష్ణ ప్రసాద్ అన్నారు.మండల పరిషత్ కార్యాలయంలో ఓడిఎఫ్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓడిఎఫ్ స్వచ్ఛభారత్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటింటికి మరుగుదొడ్డి ఉందా, వాడకం జరుగుతుందా వివరాలు తెలుసుకోవాలన్నారు. మండలంలో 20 గ్రామాలు సర్వే చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్‌గౌడ్, పిఆర్ఎఇ మనిరాజ్, ఏపీవో శ్రీనివాస్, ఎంపివో పర్వీన్, ట్రైజర్ తదితరులు ఉన్నారు.

## హోరాహోరీగా మత్స్య పారిశ్రామిక సంఘం ఎన్నికలు

### అధ్యక్షుడిగా బోనగిరి స్వామి ఎన్నిక

**చెన్నారావుపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త**

మండలంలో ముగ్ధంపురం మత్స్య పారిశ్రామిక సంఘం ఎన్నికలు హోరాహోరిగా కొనసాగాయి. అధ్యక్షుడితో పాటు డైరెక్టర్ స్థానాలకు నామినేషన్లు వేసి భరిలో నిలిచారు. సంఘంలో సభ్యులైన ఓటర్లు రహస్య పద్ధతిలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు తలపించేలా ఈ ఎన్నికలు కోలాహలంగా జరిగాయి. రెండు చానళ్లుగా విడిపోయి ఎవరికి వారు తమ యొక్క అభ్యర్థులను గెలిపించుకునేందుకు ఎత్తులకు పై ఎత్తులు వేశారు. చివరికి ఒక ఛానల్ వారంతా ఈ ఎన్నికల్లో విజయం సాధించారు. మత్స్యపారిశ్రామిక సంఘం అధ్యక్ష పదవి తొలిసారిగా అక్కల్‌చెడ గ్రామాన్ని వరించింది. గ్రామానికి చెందిన బోనగిరి స్వామి అధ్యక్షుడిగా ఎన్నిక కాగా ఉపాధ్యక్షుడిగా ముగ్ధంపురం గ్రామానికి చెందిన అల్లె అశోక్, కార్యదర్శిగా కోల అశోక్, ముగ్ధంపురంలు ఎన్నికయ్యారు. అలాగే డైరెక్టర్లుగా తూటి సాంబరావులు, ముత్యం భద్రయ్య, కేశబోయిన నర్సింహరాములు,కోల కుమారస్వామి, గౌరబోయిన విక్రమ్, గైరబోయిన పద్మలు ఎన్నికయ్యారు. అనంతరం ఎన్నికల అధికారి నాగనారాయణ వారికి ఎన్నిక ధృవపత్రాలు అందించారు. అనంతరం అధ్యక్షుడిగా ఎన్నికైన స్వామి చానల్ సభ్యులతో పాటు అక్కల్‌చెడ ముదిరాజ్ కులస్తులు హర్షం వ్యక్తం చేస్తూ టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముగ్ధంపురం, రాజపల్లి, అక్కల్‌చెడ గ్రామానికి చెందిన ముదిరాజ్ పెద్దలు, భాస్కర్, ముత్యం యాకయ్య, కోల భాస్కర్, ముత్యం వీరస్వామి, పెద్దమ్మల రాజేందర్, ముత్యం రాజయ్య, కోల రవికుమార్, తూటి రమేష్, కుమారస్వామి, రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.



## పెద్దమ్మ దీవెనలు అందరిపై ఉండాలి

**నల్లబెల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త**

ముదిరాజ్‌ల ఆరాధ్య దైవం పెద్దమ్మతల్లి దేవెనలు ప్రజలందరిపై ఉండి ఆయురారోగ్యాలు కలగడంతో పాటు పాడిపంటలు సమృద్ధిగా పెరగాలని కోరినట్లు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఎమ్మెల్సీ బండ ప్రకాష్‌లు పేర్కొన్నారు. మండలంలోని మేడపల్లి గ్రామంలో ఇటీవల నిర్మించిన పెద్దమ్మతల్లి దేవాలయంలో గురువారం పెద్దమ్మతల్లి విగ్రహాన్ని ప్రతిష్ట చేసే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పెద్ది బండ ప్రకాష్లఉ మాట్లాడుతూ అమ్మవారిని ప్రతిష్టించడం సంతోషకరమని అదేవిధంగా ఆలయ అభివృద్ధి విషయంలో ప్రజాసేవలో ఉండి సహాయ సహకారాలు అందిస్తామని వారు పేర్కొన్నారు. అమ్మవారి కరుణతో పాడిపంటలు సమృద్ధిగా ఉండి ప్రజలందరు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి కోరినట్లు వారు తెలిపారు. జడ్పిటిసి, జడ్పిఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి, ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్, వైస్ ఎంపిపి గందె శ్రీలత, శ్రీనివాస్‌గుప్తా, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి, మేడపల్లి, రాంపూర్ సర్పంచ్‌లు లావుడ్య తిరుపతి, చింతపట్ల సురేష్, ఎంపిటిసి, ఆలయ కమిటీ సభ్యులు ముదిరాజ్ కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## బాలల అక్రమ రమాణాను నియంత్రించాలి




**నర్సంపేట, ఆగస్టు 25, ప్రబాతవార్త**

బాలల అక్రమ రవాణాను నియంత్రించాల ఛాయా సోషల్ సర్వీస్ సొసైటి కార్యదర్శి కోట డేవిడ్ అన్నారు. బుదవారం సొసైటి ఆధ్వర్యంలో సాంఘీక సేవ సహకారంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రోజారాణి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాజ్యాంగం అధికరణం 23 ప్రకారం స్త్రీలను పురుషులను, పిల్లలను వస్తువుల వలె కొనడం అమ్మడం, దేవదాసి, జోగిని లాంటి అనైతిక కార్యకలాపాలకు గురి చేయడమే మనుషుల అక్రమ రవాణాగా భావించాలని మనుషులను పిల్లల్ని బెదిరంపు దౌర్జన్యం బలవంతం దోపిడీల ద్వారా వెట్టి చాకిరి బానిసత్వం లాంటి చర్యలకు పాల్పడడం మనుషుల అక్రమ రవాణా క్రిందికి వస్తుందని అన్నారు. ఈ మానవ అక్రమ రవాణా ఒక హేయమైన చర్య అని దీనిని నిర్మూలన చేయడం కొరకు సమాజంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా ఈ మానవ అక్రమ రవాణా ప్రపంచపు బ్లాక్ బిజినెస్‌లలో అతిపెద్ద మూడవ వ్యాపారముగా చలామణి అవుతుందని దీనిని నిర్మూలించకపోతే రాబోయే రోజులల్లో మానవ మనుగడ ఒక ప్రశ్నార్థకంగా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే 100, 1098కి స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,ఛాయా సంస్థ సిబ్బంది, అనిల్‌కుమార్, హాసన్‌కృష్ణ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుస్తుల పంపిణి

**చెన్నారావుపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త**

పాపయ్యపేట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం దుస్తూల పంపిణి చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాపమ్మ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో పాల్గొన్న యాజమాన్య కమిటీ చైర్మన్ జాటోతు యాకూబ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య మెరుగైన వసతులు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రైవేటు పాఠశాలలకు వెళ్లి అధిక ఫీజులు చెల్లించేకంటే అందుబాటులో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి, వెంకటేశ్వర్లు, ప్రసాద్,వినోద్, వేణు, చంద్రకళ, సునిత, సిఆర్‌పి బాలు, హేమలత పాల్గొన్నారు.



## తెలంగాణ వడ్డెర యువజన చారిటబుల్ గుంద్రపల్లి కమిటి ఎన్నిక

**నెక్కొండ, ఆగస్టు 25, ప్రభాతవార్త**

తెలంగాణ వడ్డెర యువజన చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శివరాత్రి ఐలుమల్లు ఆదేశాల మేరకు గుంప్రడల్లి గ్రామ కమిటీ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆలకుంట శ్రీనివాస్, జిల్లా కార్యదర్శిగా సూర్యశంకర్,గ్రామ అధ్యక్షుడిగా బొంత రామచందర్‌ను నియమించడం జరిగింది. ఉపాధ్యాయులు బొంత శ్రీనివాస్ నియమించారు. కార్యదర్శిగా బొంత కుమార్, సలహాకార్యదర్శిగా బొంత శ్రీనివాస్, ప్రధానకార్యదర్శిగా బొంత రాజ్‌కుమార్, నియమించారు.



# ములుగు జడ్పీ చైర్మన్‌ను కలిసిన సీనియర్ మేట్స్

## సీనియర్ మేట్స్‌ను ఫీల్డ్ అసిస్టెంట్లుగా నియమించాలి

### ములుగు మండల సీనియర్ మేట్‌లు

ములుగు, ఆగస్టు 25, ప్రభాతవార్త :

నేషనల్ మెబైల్ మానిటరింగ్ సిస్టం (ఎన్ఎంఎంఎస్) సీనియర్ మేట్స్‌ను ఫీల్డ్ అసిస్టెంట్లుగా కొత్త గ్రామపంచాయతీల్లో విధుల్లోకి తీసుకోవాలని సీనియర్ మేట్స్ గురువారం ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ములుగు మండలంలో గత కొన్ని సంవత్సరాలుగా సూపర్ వైజర్స్‌గా పనిచేస్తూ ప్రభుత్వం అమలు చేసే ఉపాధి హామీ పథకం విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. మేము చేస్తున్న పనిని, శ్రమను గుర్తించి ఫీల్డ్ అసిస్టెంట్లు లేని గ్రామపంచాయతీల్లో, కొత్తగా ఏర్పడిన గ్రామపంచాయతీల్లో తమను ఫీల్డ్ అసిస్టెంట్లుగా నియమించాలని వారు జడ్పీ చైర్మన్‌ను ఈ సందర్భంగా కోరారు. ములుగు మండలంలో మొత్తం 14 మంది సీనియర్ మేట్స్ ఉన్నారని, గతంలో పలు విధాలుగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఉపాధిహామి పనులను పక్కాగా అమలు చేశామని వారు పేర్కొన్నారు. మండలంలో మొత్తం కొత్త గ్రామపంచాయతీలు 10 ఉండగా వివిధ కారణాలుగా ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిసెటంట్‌లు 4 ఉన్నాయని వారు తెలిపారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ మాట్లాడుతూ మేట్‌ల విన్నపాన్ని ప్రభుత్వానికి నివేదించి న్యాయం జరిగేల చూస్తానని హామీ ఇచ్చారు. ప్రధానంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ద్వారా సింఎ కేసిఆర్ దృష్టికి తీసుకెళతానని ఆయన తెలిపారు. కాగా తమ సమస్యపై సానుకూలంగా స్పందించిన ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేట్స్ ధరావత్ విజేందర్, మహేష్ అశోక్, జగదీష్, భద్రయ్య, వెంకన్న, మహబూబ్ సింగ్, కుమార్, రాజు, విరాట్, హరీష్, వేణు తదితరులు పాల్గొన్నారు.



## ములుగులో రెడ్ కో చైర్మన్ పుట్టిన రోజు వేడుకలు

### ఆసుపత్రిలో పండ్లు పంపిణి చేసిన గండ్రకోట

ములుగు, ఆగస్టు 25, ప్రభాతవార్త :

రెడ్ కో చైర్మన్ ఏరువ సతీష్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు గండ్రకోట శ్రీదేవిసుధీర్ యాదవ్ రోగులకు పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లాలోని మారుమూల ప్రాంతం నుండి టిఆర్ఎస్ పార్టీలో కీలకంగా ఎదిగిన ఉద్యమ సమయంలో ఎంతగానో పనిచేశాడని అన్నారు. ఆయన సేవలను గుర్తించి సిఎం కేసిఆర్ రెడ్ కో చైర్మన్‌గా నియమించారని తెలిపారు. పేదల పక్షాన నిలబడి వారికి ఆసరాగా ఉంటున్న ఆయన రానున్న రోజులో ్ల మరెన్నో జన్మదినాలు జరుపుకొని నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ములుగు మాజీ ఎంపీపీ భూక్య మురళి, ఎంపీటీసీ సత్యనారాయణ, సర్పంచ్ మాలోతు రవీందర్, దిలీప్ రెడ్డి, కేశెట్టి రాజు, పసుల కార్తీక్, పెండ్యాల సుందరం, శ్రీకాంత్ రెడ్డి, ఎనగందుల వెంకన్న, హరీష్ తెరాస నాయకులు పాల్గొన్నారు.



## టిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

### గులాబి కండువా కప్పి ఆహ్వానించిన జడ్పీ చైర్మన్

### ముఖ్యమంత్రి కేసిఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రాభివృద్ధి

### తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలి

### ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్

వెంకటాపూర్, ఆగస్టు 25, ప్రభాతవార్త :

వెంకటాపూర్ మండల కేంద్రంలో వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రేస్ నాయకులు, కార్యకర్తలు ములుగు నియోజకవర్గ ఇంచార్జీ, జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు లింగాల రమణా రెడ్డి సమక్షంలో ఆ పార్టీకి రాజీనామా చేసి టిఆర్ఎస్ పార్టీలో గురువారం చేరారు. జడ్పీ చైర్మన్ గులాబి కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలోనే టిఆర్ఎస్ పార్టీకి అత్యంత ప్రజాదరణ పొంది, పార్టీ సభ్యత్వం కలిగి ఉందని తెలిపారు. టిఆర్ఎస్ పార్టీలో చేరడం పట్ల మనమంతా గర్వపడాలని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి కేసిఆర్ అనుభవంతో కూడిన దిశానిర్దేశం చేయడం, యంగ్ డైనమిక్ నాయకుడు కేటిఆర్ పార్టీలో కీలకంగా పనిచేయడం మనందరి అదృష్టంగా భావించాలని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తు లేని ప్రతిపక్ష పార్టీలతో ఒరిగేది ఏమి లేదని, దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ పార్టీలకు రాజీనామా చేసి బంగారు తెలంగాణకు బాటలు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో యువత భాగస్వాములు కావాడం సంతోషంగా ఉందని జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ తెలిపారు. కొత్తగా పార్టీలోకి చేరిన వారికి టిఆర్ఎస్ పార్టీలో తగిన గుర్తింపు లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. టిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో నరెడ్ల విజెందర్, బూస రమేష్, ఓదెల నరేందర్, రుద్రోజు సత్యనారాయణ, పిట్టల సురేష్, ఎండీ. రహీమొద్దీన్ (ఆటో) వెళ్తుర్లపల్లి నుండి భీముని లక్ష్మణ స్వామి, ఇటుకల మహేందర్, వేల్పుగొండ సదయ్య, బొచ్చు రఘు లతో పాటు సుమారు 200 మంది చేరినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, రైతు బంధు ములుగు, భూపాలపల్లి జిల్లాల అధ్యక్షులు పల్ల బుచ్చయ్య, ఏటురునాగారం మండల అధ్యక్షులు గడదాసు సునీల్, ఆదివాసీ సర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు, ఏటూరునాగారం సర్పంచ్ ఈసం రామ్మూర్తి, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య, జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పోరిక గోవింద్ నాయక్, మల్క రమేష్, డీసీసీబి డైరెక్టర్ మాడ్గుల రమేష్, మేడారం ట్రస్టుబోర్డు డైరెక్టర్ తండ రమేష్, పీఏసీఎస్ డైరెక్టర్లు, చైర్మన్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, టిఆర్ఎస్ పార్టీ గ్రామకమిటీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, రైతు బంధు సమితి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మల్లంపల్లి తెరాస నాయకుల తీరు ప్రజా వ్యతిరేకం

### 30 రోజుల నిరంతర పోరాటానికి ఐక్యసంఘాల మద్దతు

ములుగు టౌన్, ఆగష్టు 25, ప్రభాతవార్త

మల్లంపల్లి మండల సాధన సమితి మండల ఏర్పాటు కోసం చేస్తున్న ఉద్యమ కార్యచరణలో భాగంగా రిలే నిరహార దీక్షలు 30వ రోజుకు చేరుకోగా ప్రజా సంఘాల నాయకులు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధన సమితికి ప్రజా సంఘాల మద్దతు ఉందని,30 రోజుల నిరంతర పోరాటం ప్రజల్ని కదిలించిందని ప్రశంసించారు.హామీలు ఇచ్చిన స్థానిక సర్పంచ్‌తో సహా ప్రజా ప్రతినిధులు గడువు పెంచుతుంటే ఉద్యమం నీరుగారుతోందని భ్రమ పడిపోతున్నారని వారు మండిపడ్డారు.సాధన సమితి జెండా...ఎజెండా కేవలం మండల సాధన కోసమేనని తేల్చి చెప్పారు.సాధన సమితి ఉద్యమాన్ని స్థానిక నాయకులు నీరుగార్చే కుట్రలు చేస్తే ఎవరిని వదిలేదని హెచ్చరించారు.అనంతరం సాధన సమితి అధ్యక్షులు గోల్కొండ రాజు మాట్లాడుతూ ఇప్పటికైనా సర్పంచ్, ప్రజా ప్రతినిధులు ఐక్య పోరాటం కోసం జాక్ ఏర్పాటు కోసం కలిసిరావాలని, ప్రజల కోసం పోరాటం చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ముత్యాల వెంకటేశ్వర్లు, తోటకూరి శ్రీకాంత్‌గౌడ్, జనగాం మల్లయ్య గౌడ్, సాధన సమితి నాయకులు కానుగంటి సతీష్, అనిల్ రెడ్డి, సంపత్, చందా రాము, బక్కి నాగరాజు, తోటకూరి శ్రీకాంత్, బాబుల్, జింక వేణు, మాచర్ల రాజు, అల్లపు రాజు, చిమ్మని నరేష్, గొట్టెముక్కుల రాకేష్ వర్మ, బలుగు గణేష్, దాసరి వెంకటేష్, నల్లెల రాజేష్. అఖిల పక్ష నాయకులు ల్యాద శ్యామ్‌రావు, చిట్టి రెడ్డి రాంరెడ్డి, గోల్కొండ రవి, చెరుకుపెల్లి శ్రీకాంత్, నాయకులు సత్తు వేణు,సత్తు రామ్మూర్తి, సత్తు రాజేందర్, సత్తు సతీష్, పల్లె ప్రతాప్‌రెడ్డి, వడ్లూరి పెద్ద రాజు, వడ్లూరి హరీష్, వేముల భిక్షపతి, ముత్యాల భాస్కర్ పాల్గొన్నారు.







## 3వార్డెన్ వర్కర్‌పై చర్యలు తీసుకోవాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సాగర్

ఏటూర్‌నాగారం, ఆగస్టు 25, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని బీసీ బాయ్స్ హాస్టల్ వార్డెన్ మరియు వర్కర్‌పై చర్యలు తీసుకోవాలని ఏఎస్ఐఎఫ్ జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్ ప్రభు



త్వాన్ని డిమాండ్ చేశారు. ఏటూర్‌నాగారం మండల కేంద్రంలోని బాయ్స్ హాస్టల్‌ను గురువారం సందర్శించి విద్యార్థులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ హాస్టల్ వర్కర్ మద్యం సేవించి వచ్చి విద్యార్థులను ఇష్టం వచ్చిన ట్లుగా కొడుతున్నారని విద్యార్థులు మా దృష్టికి తీసుకొచ్చారని, అలాగే మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని, ఎగ్స్ కూడా ఇవ్వడంలేదని అన్నారు. బాత్ రూమ్‌లకు డోర్లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురువు తున్నారని అన్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి హాస్టల్ వార్డెన్, వర్కర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని, వార్డెన్ స్థానికంగా ఉండే విధంగా చూడాలని, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, హాస్టల్ విద్యారఉ్థల సమస్యలు వెంటనే పరిష్కరి ంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని యెడల ఎఐఎస్ఎఫ్ ఆధ్వం ్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి మాతంగి మోహన్, రాజ్ కుమార్, దేవరాజ్, నరేష్, మహేష్ రాకేష్ పాల్గొన్నారు.

## ఎస్సైని కలిసిన టిఆర్ఎస్ నాయకులు

### శాలువా, పూలగుచ్ఛంతో సన్మానం

వెంకటాపూర్, ఆగస్టు 25, ప్రభాతవార్త :

వెంకటాపూర్ మండలం నూతన ఎస్సైగా విధుల్లోకి చేరిన తాజొద్దిన్‌ను టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు లింగాల రమణారెడ్డి ఆధ్వర్యంలో గురువారం పోలీస్ స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పూలగుచ్ఛం అందించి, శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య, జడ్పీటీసీ గై రుద్రమదేవి అశోక్, డిసిసిబి డైరెక్టర్ మాడ్గుల రమేష్, ఎంపీటీసీలు, సర్పంచులు, పిఏసిఎస్ చైర్మన్‌లు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, వార్డు మెంబర్లు, ఉపసర్పంచులు, రైతు బంధు జిల్లా కమిటి సభ్యులు, మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయిలో మరోసారి తెలంగాణ కీర్తిపతాక రెపరెపలు!

**హన్మకొండ ప్రభాతవార్త ప్రతినిధి, ఆగస్టు 26:**

తెలంగాణ రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి జాతీయ చర్చగా మారింది. ఇక్కడ అమలవుతున్న అభివృద్ధి పథకాలు, ప్రత్యేకించి పల్లె ప్రగతి జాతీయ పతాకగా మారింది. ఈ నెల 22, 23 తేదిల్లో కేంద్ర ప్రభుత్వం పంజాబ్‌లోని చండిగర్‌లో నిర్వహించిన జాతీయ సెమినార్‌లో మన రాష్ట్రం నుండి పాల్గొన్నస్తానిక సంస్థల ప్రజాప్రతినిధులు తెలంగాణ అభివృద్ధి సెమినార్‌లో వివరించారు. దీంతో అక్కడ హాజరైన కేంద్ర మంత్రి ఆ రాష్ట్ర మంత్రి సహా, మిగతా రాష్ట్రాల స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు తెలంగాణపల్లెల అభివృద్ధిపై అభినందిస్తూ, ఆసక్తి కనబరిచారు. ఈ విషయాలను దేశంలోనే ఉత్తమ గ్రామపంచాయతీగా ఎంపికైన మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజవకర్గ పరిధిలోని తొర్రూరు మండలం వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ లింగన్నగౌడ్ రాష్ట్రపంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుని కలిసి చెప్పారు.దీంతో మంత్రి ఎర్రబెల్లి ఆ సర్పంచ్‌ని పాల్గొన్న ఇతర ప్రజాప్రతినిధులు అభినందించారు. మన ప్రగతి మరోసారి దేశానికి చాటి చెప్పినందుకు సంతోషం వ్యక్తం చేశారు. సాఫల్య ఫలం, సిఎం కేసిఆర్‌కే దక్కుతుందని అన్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పంజాబ్‌లోని చండీగర్‌లో ఈ నెల 22, 23 తేదిల్లో గ్రామ పంచాయతీలలో



స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల స్థానీకరణ- గ్రామ పంచాయతీలలో స్వీయ నిర్మాణాత్మక మౌలిక సదుపాయాలు అనే అంశంపై మీద రెండు రోజుల సెమినార్ నిర్వహించారు. ఈసెమినార్‌కి దేశ వ్యాప్తంగా స్థానిక సంస్థల ప్రజారపతినిధులు హాజరుకాగా తెలంగాణ రాష్ట్రం నుంచి దేశంలోనే ఉత్తమంగా ఎంపికైన స్థానిక సంస్థల నుంచి ప్రతినిధులను పంపించారు. ఆదిలాబ్ జిల్లా పరిషత్ చర్మన్ జనార్ధన్‌రెడ్డిరాథోడ్, రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి ఎంపిపి గోవర్ధన్‌రెడ్డి, వరంగల్ జిల్లా గీసుగొండ మరియాపురం సర్పంచ్ బాల్‌రెడ్డి, ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం ముఖరాకే గ్రామ సర్పంచ్ మీనాక్షి, మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మండలం వెంకటాపూర్ సర్పంచ్ లింగన్నగౌడ్, నిజామబాద్ జిల్లా మార్తడ్ సర్పంచ్ దరణి, హన్మకొండ డీపీవో జగదీశ్వర్‌లు ప్రతినిధులుగా హాజరయ్యారు. కాగా వీరంతా రాష్ట్రంలో సీఎం కేసిఆర్ నేతృత్వంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆధ్వర్యంలో అమలవుతున్న పల్లె ప్రగతి పథకం 15వ ఆర్థిక సంఘం నిధులకు సమానంగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులు, వివిధ పథకాలు, ఉపాధిహామి నిధులను సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధిని సాధిస్తున్నామని సెమినార్‌లో మాట్లాడుతూ తెలిపారు. అలాగే దేశంలో ఎక్కడ లేని విధంగా ప్రతి గ్రామానికి ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్, నర్సరీలు డంపింగ్ యార్డులు, పల్లె ప్రకృతి వనాలు, బృహత్ ప్రకృతి వనాలు, స్మశానవాటికలు ఏర్పాటు చేసిన విధానాన్ని వివరించారు. అయితే ఇలాంటి పథకాలేవి తమ తమ రాష్ట్రాల్లో లేవని వారు తెలిపారని వారు అన్నారు. గాంధీజి కళలు గన్న గ్రామ స్వరాజ్యాన్ని తెలంగాణలో సీఎం కేసిఆర్, మంత్రి ఎర్రబెల్లిలు చేసి చూపిస్తున్నారని వివరించారు. దీంతో ఆసెమినార్‌లో పాల్గొన్నవారంతా అభినందలను తెలిపారన్నారు. కేంద్రమంత్రి సైతం తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సెమినార్‌కు హాజరైన వారికి సూచించారని వారు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తనను కలిసిన ఆ సెమినార్‌కు హాజరై వచ్చిన ప్రజాప్రతినిధులందరిని అభినందించారు. ఇవాల తెలంగాణలో ప్రతి పల్లె ఆదర్శంగా మారిందని ఈ క్రెడిట్ అంతా సీఎం కేసిఆర్, మంత్రి కేటిఆర్‌కే దక్కుతుందని, దేశానికి ఆదర్శంగా తెలంగాణను తీర్చిదిద్దుతూ బంగారు తెలంగాణ చేస్తున్న వారికి తాను కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

## నేషనల్ మెరిట్ స్కాలర్‌షిఫ్‌కి ఎంపికైన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని

**ఏటూర్‌నాగారం,ఆగస్టు 25, ప్రభాతవార్త :**



ఏటూర్‌నాగారం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని బి. లంకేశ్వరి నేషనల్ మెరిట్ స్కాలర్‌షిఫ్‌కు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ భగద్షీత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ కళాశాలలో బైపీసీ విద్యా సంవత్సరంలో 922/1000 మార్కులు సాధించి జాతీయ ఉపకార వేతనానికి అర్హత సాధించినట్లు తెలిపారు. దీంతో లంకేశ్వరికి కేంద్ర ప్రభుత్వ విద్యా శాఖ పక్షాన డిగ్రీ మూడు సంవత్సరాలు, పీసీ రెండు సంవత్సరాలు మొత్తం 5 సంవత్సరాలకు గాను నెలకు రూ. 1000 చొప్పున ఉపకార వేతనాన్ని ప్రభుత్వం నుంచి వస్తుందని తెలిపారు. తమ కళాశాల విద్యార్థిని ఉత్తమ ప్రతిభ కనబరిచి నేషనల్ మెరిట్ స్కాలర్‌షిఫ్‌కు ఎంపిక కావడంతో ప్రిన్సిపల్ భగద్షీత, అధ్యాపకులు రాజేంద్ర ప్రసాద్, పవణ్ రాజ్, వెంకటేశ్వర్లు, అనీల్ కుమార్, శంకర్, భిక్షం, నరేష్‌లు లంకేశ్వరిని అభినందించారు.

## మలేరియా రాకుండా చూసుకోవాలి

*దుగ్గొండి, ఆగస్టు 26, ప్రభాతవార్త*

గ్రామాల్లో మలేరియా వ్యాది రాకుండా జాగ్రత్తలు పాటించాలని రాష్ట్ర ఆరోగ్య సహాయ సంచాలకులు డా.నాగయ్య అన్నారు. మండలంలోని చలపర్తి గ్రామంలో శుక్రవారం డెంగ్యూ మలేరియాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమలతో మలేరియా, డెంగ్యూ వ్యాదులు వస్తాయన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గుంతలలో నీరు నిల్వఉండకుండా కిరోసిన్ చల్లుకోవాలన్నారు. టైరుముక్కలు, పెంకులు, టైర్‌ట్యూబ్‌లు, కొబ్బరి చిప్పలు ఉంచుకోవద్దన్నారు. దోమలు రాకుండా స్ప్రే చేయాలన్నారు. దోమతెరలు ప్రతి ఒక్కరు వాడాలన్నారు. సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి నంద, హెల్త్ అసిస్టెంట్ చాణిక్య, ప్రేమలత, బుజ్జమ్మ తదితరులు ఉన్నారు.

## హ్యాండ్ ఆఫ్ హోప్ ఫ్రీ మెడికల్ క్యాంప్

*రఘునాథపల్లి, ఆగస్టు26, ప్రభాతవార్త:*



మండలంలోని కంచనపల్లి గ్రామంలోని ప్రైమరీస్కూల్‌లో సెంటినరీ బాప్టిస్టు చర్చి ఆధ్వర్యంలో శుక్రవారం హ్యాండ్ ఆఫ్ హోప్ హైదరాబాద్ వారిచే ఫ్రీ మెడికల్ క్యాంప్ నిర్వహించారు. అందులో భాగంగా గ్రామస్తులకు, పిల్లలకు ఉచిత కంటి, దంత, రక్తపరీక్షలు, బీపీ,షుగర్, ఈసీజీ, ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు కూడా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంచనపల్లి రగామ సర్పంచ్ గవ్వాని విజయ నాగేశ్వర్‌రావు, ఎంపీటీసీ కేమిడి రమ్యారాఉ, సందీప్‌పాల్, గుండె జోసఫ్, గొల్లూరి ఏలియా,కందుకూరి యోనా, హ్యాండ్ ఆఫ్ హోప్ వైద్యబృందం పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితను పరామర్శించిన ప్రభుత్వ చీఫ్‌విఫ్ దాస్యం వినయ్‌భాస్కర్

*హన్మకొండ, ప్రభాతవార్త ప్రతినిధి, ఆగస్టు 26:*

ఎమ్మెల్సీ కవితపై నిరాధర ఆరోపణలు చేయడం, ఇంటిపై బిజెపి కార్యకర్తలు దాడి పట్ల విచారం వ్యక్తం చేస్తూ కవిత ఇంటి వెళ్లి సంఘీభావాన్ని చీఫ్ విప్ వినయ్‌భాస్కర్ తెలిపారు.





## దళితబంధు యూనిట్ గ్రౌండింగ్ పనులు పర్యవేక్షించాలి

### -సాంఘీక సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి విజయ్ కుమార్

**వరంగల్ కలెక్టరేట్, ఆగష్టు 26, ప్రభాతవార్త**

దళిత బంధు ద్వారా లబ్ధిదారులు ఎంచుకున్న పథకం అమలు పర్యవేక్షించాలన్నారు. సాంఘీక సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి విజయ్‌కుమార్ శుక్రవారం వరంగల్ కలెక్టర్ కార్యాలయ మినీ సమావేశ మందిరంలో దళిత బంధు పథకం రాష్ట్ర సలహాదారు లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్, డాక్టర్ బి.గోపి కలిసి లబ్ధిదారులకు లాభసాటి వ్యాపారం కోసం దళిత ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ప్రతినిధులు, సెర్ఫ్ ప్రతినిధులు వివిధ రంగాలలో లాభాలు ఆర్జించే వ్యాపారం పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం అని అన్నారు. వారు ఎంచుకున్న పథకం అమలు, లాభసాటి వ్యాపారం కోసం అధికారులు, లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని కోరారు. వివిధ శాఖల ద్వారా లబ్ధిదారులకు యూనిట్లు (పథకాలు) నుంచి అధిక లాభాలు ఆర్జించే వ్యాపార నిర్వహణచూడాలని సుమారు పదిహేను వందల యూనిట్లలో లబ్ధిదారులకు కేవలం ట్రాన్స్ఫర్ కాకుండా ఇతర లాభసాటి వ్యాపారాలపై దృష్టి పెట్టి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు పథకం రాష్ట్ర సలహాదారు లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి, డిక్కీ సంస్థ ప్రతినిధులు, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ మాధవి లత, దళిత బందు ప్రత్యేక అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆసరాతో తాత, అవ్వల కళ్ళల్లో సంతోషం



### - కొత్తపెన్షన్‌కార్డులు పంపిణీచేసిన ఎమ్మెల్యే, జడ్పీచైర్‌పర్సన్

**శాయంపేట, ఆగస్టు 26, ప్రభాతవార్త:**

పార్టీలకు అతీతంగా పారదర్శకంగా పాలన సీఎం కేసీఆర్ కొనసాగిస్తున్నారని, ఎమ్మెల్యేగండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్‌జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. శాయంపేట మండలంలోని కొప్పుల, గంగిరేణి గూడెం గ్రామాలలో సీఎం కేసీఆర్ ఇటీవలె ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న కొత్తపెన్షన్లను అర్హులైన వారికి కార్డులను ఎమ్మెల్యే, జడ్పీచైర్‌పర్సన్ ముఖ్యఅతిథులుగా పాల్గొని అందించారు. నాడు ఇచ్చిన హామీ ప్రకారం 57సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికి అలాగే ఒంటరి మహిళ, వితంతు మహిళ, వికలాంగులకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ఇప్పుడిప్పుడే మెరుగుపడుతున్న సందర్భంలో ప్రజాసంక్షేమమే ధ్యేయంగా గ్రామాలు, పట్టణాల్లోకలిగిన ప్రతీ ఒక్కరికి ఈ పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని, ఈ యొక్క పెన్షన్ తీసుకోవడంలోఎవరు కూడా దళారులను నమ్మవద్దని, ప్రభుత్వం ఎంతో ఖర్చుచేసి ఇస్తుందన్నారు. ఇప్పటికీ పెన్షన్‌రాని వారు ఎవరైనా ఉంటే బాధపడకుండా సత్వరమే మీయొక్క కార్యదర్శిని కానీ మండల స్థాయి అధికారికి సకాలంలో అందిస్తే వారికి కూడా వస్తాయని, ఎవరు ఆందోళన చెందవద్దన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పీఏసీఎస్, చైర్మన్, ప్రజాప్రతినిధులు, పార్టీనాయకులు పాల్గొన్నారు.

## మైనార్టీ విద్యార్థికి హైజంప్‌లో గోల్డ్‌మెడల్

**జనగామటౌన్, ఆగస్టు26, ప్రభాతవార్త:**

జనగామ జిల్లాకేంద్రంలోని మైనార్టీ గురుకుల జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థి రాష్ట్రస్థాయి హైజంప్‌లో గోల్డ్‌మెడల్ సాధించాడని కళాశాల ప్రిన్సిపాల్ పి.అనిల్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిఆరు. ఈనెల 24,25వ తేదీలలో మెదక్ జిల్లా ఇందిరగాంధీ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ హైజంప్ పోటీలలో కళాశాలకు చెందిన కన్నబోయిన రాకేష్ రికార్డుస్థాయిలో 1.68మీటర్లు జంప్‌చేసి బంగారుపతకాన్ని కైవసం చేసుకున్నాడని తెలిపారు. మైనార్టీ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో సైతం రాణిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. ప్రతిభ చూపిన రాకేష్‌ను జనగామ జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి




సయ్యద్ ఇస్మాయిల్, కళాశాల కో-ఆర్డినేటర్ రేణుక, పీడీ రాజు, స్కూల్‌ప్రిన్సిపాల్ స్టాన్లీ డెంజెల్, అధ్యాపకులు విద్యార్థులు అభినందిస్తూ జాతీయస్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.

# ఎమ్మెల్సీ కవితపై బీజేపి నాయకుల ఆరోపణలు, దాడులు సిగ్గుచేటు

### -యాత్రలపేరుతో ప్రజలకు తప్పుడు సంకేతాలు
### -టీఆర్ఎస్ జిల్లా నాయకులు గందె నవీన్

*పోచమ్మమైదానం, ఆగష్టు 25, ప్రభాతవార్త*

ఇటీవల ఎమ్మెల్సీ కవితపై కొంతమంది బీజేపి నాయకులు చేసిన పసలేని ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆదేశాల మేరకు 28వ డివిజన్‌లో తన కార్యాలయంలో టీఆర్ఎస్ జిల్లా నాయకులు గందె నవీన్ కల్పన తీవ్రంగా ఖండిస్తున్నామని ఒక ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల దృష్టికి తీసుకువెళ్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్‌పై భాజాపా నాయకులు, కేంద్ర నాయకత్వం అబద్ధాలను ప్రచారం చేస్తూ కక్ష్యపూరిత చర్యలను అవలంభిస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సీఎం కేసీఆర్ అమలవుతున్న రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, 2016 వృద్ధ్యాప్య, 2016 వికలాంగుల పెన్షన్లు, రైతు బంధు, రైతు భీమా, ఇంకా అనేక సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక కేసీఆర్‌కుటుంబం పై బీజేపి నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని గందె నవీన్ బీజేపి పార్టీపై నిప్పులు చెరిగారు . తలసరి ఆదాయంలో తెలంగాణ రాష్ట్రందేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని ప్రగతి పథంలో వెళ్తున్న రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్‌ను అదునదకోవాలనే ప్రతయత్నంలో భాగంగా బీజేపి నాయకులు ఎమ్మెల్సీ కవితపై నిరాధారమైన ఆరోపణలు,అప్రజాస్వామికంగా దాడులు చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. కేంద్ర ప్రభుత్వందగ్గర ఏమైనా ఆధారాలు ఉంటే చట్టం పరిధిలో ఉన్న ప్రక్రియను అనుసరించి విచారణ చేపట్టాలి కానీ ఎమ్మెల్సీ కవిత వ్యక్తిగత ప్రతిష్టను భంగం చేయడం పట్ల కేంద్ర ప్రభుత్వం వైఖరి ఏమిటో ప్రజలకు అర్థమవుతుందని ధ్వజమెత్తారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశీస్సులు సీఎం కేసీఆర్‌పై ఉన్నంతకాలం ఎవరు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన తెలంగాణ ప్రజలు సహించబోరని భవిష్యత్తులో బీజేపి పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు.



# సాంప్రదాయక జీవనవిధానమే ఆరోగ్య పరిరక్షణ

### -ఘనంగా కాకతీయ యూనివర్సిటీ స్నాతకోత్సవాలు
### -ప్రారంభించిన గవర్నర్ తమిళ్‌సై సౌందర్‌రాజన్

*ప్రభాతవార్త ప్రతినిధి, హన్మకొండ*

సామాజిక వ్యవస్థలో సాంప్రదాయక జీవన విధానం ఆరోగ్య పరిరక్షణ విషయంలో ఎంతో కీలకంగా దోహదపడుతుందని తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయాల ఛాన్సలర్ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళ్‌సై సౌందర్ రాజన్ అన్నారు. గురువారం కాకతీయ విశ్వవిద్యాలయం 22వ స్నాతకోత్సవం కార్యక్రమం యూనివర్సిటీ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి న్యూఢిల్లీలోని సైన్స్, ఇంజనీరింగ్ పరిశోధన బోర్డు విభాగం కార్యదర్శి ఆచార్య సందీప్ వర్మ అధ్యక్షత వహించగా, కాకతీయవిశ్వవిద్యాలయ ఉపకులపతి తాటికొండ రమేష్, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ..**

సంప్రదాయక జీవన విధానం, ఆమారపు అలవాట్లు మనకు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఆరోగ్య పరిరక్షణ విషయంలో అందరూ జాగరూకతతో వ్యవహరించాలని మారుతున్న కాలనికి అనుగుణంగా నేటి యువతరం మారుతుందని ఆహారపు విషయాలల్లో సాంప్రదాయక ఆహారాన్ని తీసుకోకుండా, ఫాస్ట్ ఫుడ్ ఆహారాన్ని తీసుకోవడం చాలా వరకు విఘాతం కలుగుతుందని ఆరోగ్య పరిరక్షణ విషయంలో కీలకంగా వ్యవహరించాలన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే ఆరోగ్యం ముఖ్యమని,యువత ఎప్పుడు సంతోషంగా జీవన విధానంలో సాంప్రదాయక విధానం అనుసరించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యను మరింత బలోపేతం చేసే దిశగా తన వంతు పాత్ర పోషిస్తానని విశ్వవిద్యాలయాల ఉపకులపతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో విశ్వవిద్యాలయాల్లో బోధన పరిశోధన రంగాన్ని మరింత పటిష్ట పరుచుటకు తగిన చర్యలు తీసుకోనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

**ఆచార్య సందీప్ మాట్లాడుతూ...**

కరోనా సమయంలో భారతదేశం ప్రజలు అనుసరించిన నిబద్ధత విధానమే ప్రపంచానికి ఎంతో ఆదర్శంగా నిలించిందని అభిప్రాయపడ్డారు. భారతదేశ ప్రధానమంత్రి సూచిస్తున్న విధంగా అభివృద్ధిపరుస్తున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని దేశాభివృద్ధిలో ఎంతో దోహదపడుతుందన్నారు. భారతదేశంలో ఫార్మసీ రంగం ఎంతగానో అభివృద్ధి దిశలో పయనిస్తుందని, ముఖ్యంగా కరోనా వైరస్ నిరవాణకు ఉత్పత్తి చేసిన వ్యాక్సినేషన్ ప్రపంచ దేశాల కంటే ముందుగానే భారతదేశంలో తయారుచేశామని, ఇది దేశ గొప్పతనం అభిప్రాయపడ్డారు. అనంతరం గవర్నర్ చేతుల మీదుగా ఆర్ట్స్, సోషల్ సైన్స్, కామర్స్, సైన్స్, ఫార్మసీ, విద్యావిభాగం, ఇంజనీరింగ్ విభాగాల్లో 52 పీహెచ్‌డీ డిగ్రీలు, 192 బంగారు పథకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులుడాక్టర్ చంద్రమౌళి రచన రాజిరెడ్డి, డాక్టర్ నాగేంద్రబాబు, డాక్టర్ మధన్‌కుమార్, డాక్టర్ సీతారాం ఆచార్య మనోహర్, డాక్టర్ సుమతి రెడ్డి, కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్టర్ ఆచార్య వెంకట్ రామ్‌రెడ్డి, పరీక్షల విభాగం అధికారి ఆచార్య మల్లారెడ్డి వివిధ విభాగాలకు చెందిన డీన్‌లు అధ్యాపకులు, విద్యార్థులు బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.








## సెంటీమెంట్ తెచ్చిన తిప్పలు

### -నాటి సాయిబాబానే నేటి సతీష్
### -ఫిక్స్ డిపాసిట్‌కు వచ్చిన కొత్త తంటా

*వేలేరు, ఆగష్టు 25, ప్రభాతవార్త*



ప్రసవం అనంతరం మగ బిడ్డకు జన్మనిచ్చిన ఆ తల్లి (లక్ష్మి) కొద్ది గంటల్లోనే తుది శ్వాస విడిచి వెళ్లగా, తల్లిపాలు పట్టించలేక బిడ్డ బతుకుతాడో లేడో అనే సందిగ్ధంలో దిక్కుతోచని ఆ తండ్రి (బొనగాని సారయ్య) తనకిష్టదైవమైన సాయిబాబా నామాన్ని ఆ పసికందుకు పెట్టాడు. అప్పటికే ముగ్గురు ఆడపిల్లలు, ఒక మగ బిడ్డకు జన్మనిచ్చిన ఆ తల్లి 5వ సంతానానికి జన్మనిచ్చిన అనంతరం మరణించగా తల్లిలేని ఆ 5గురు పిల్లలను రాధిక, సునీత, మల్లికార్జున్, సతీష్‌లను చూసి చలించిపోయిన ఆనాటి గ్రామ పెద్ద గాదె సంజీవరెడ్డి, నాటి, నేటి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య సహకారంతో ఒక లక్ష రూపాయలు ఆ తండ్రికి అందించాడు. అట్టి లక్ష రూపాయలు చేతిలో ఉంటే ఖర్చవుతాయని ఆలోచనతో 5గురు పిల్లలపై ఆతండ్రి ఫిక్స్డ్ డిపాజిట్ చేయడం జరిగింది. 5వ సంతానమైన సతీష్‌కి ఫిక్స్డ్ డిపాజిట్ చేసే సమయం నాటికి నామకరణం చేయకపోవడంతో ఇష్టదైవమైన సాయిబాబా పేరుతోచేయించాడు. 2018లో తండ్రి మరణించగా ఆ సాయిబాబ సెంటిమెంట్ కాస్త ఇప్పుడు తిప్పలు తెలిచ్చి పెట్టింది. మెచ్యూరిటీ సమయం అవడంతో ఫిక్స్ డిపాజిట్‌ను విడుదలచేయడానికి వేలేరు ఎస్బీఐకి వెళ్లగా సాయిబాబా విషయం బయటపడింది. తన జననం అనంతరం తల్లి, 2018లో తండ్రి మరణించగా అనాధగా మిగిలిన ఆ యువకుడికి అంతో ఇంతో ఆర్థికంగా నిలబడడానికి తన తండ్రిచేసిన ఫిక్స్డ్ డిపాజిట్ కూడా చేతికందని పరిస్థితి నెలకొంది. నాటి సాయిబాబే నేటి సతీష్ కాగా తండ్రి చేసిన తప్పిదానికి కుమారుడు బలికావద్దని అట్టి ఫిక్స్ డిపాజిట్ మొత్తాన్ని సతీష్ ఖాతాలో జమచేయాలని మిత్రులు, గ్రామస్తులుకోరారు.

## ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

*ధర్మసాగర్, ఆగష్టు 25, ప్రభాతవార్త*

కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నేటి నుంచి 28వరకు జరుగు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వుట్కూరి ప్రణీత్ గౌడ్ పిలుపునిచ్చారు. ధర్మసాగర్ మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద గురువారం ఏఐఎస్ఎఫ్ మూడవ రాష్ట్ర మమాసభల వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా మూడవ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా భారతదేశ స్వతంత్రం కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన ఘనత ఏఐఎస్ఎఫ్ దక్కించుకుందన్నారు. విద్యార్థుల శ్రేయస్సు కోసం అశేష త్యాగాలు చేస్తు నాటి నుంచి నేటి వరకు గల్లీ నుంచి ఢిల్లీ వరకు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలే ఊపిరిగా ఏఐఎస్ఎఫ్ పోరాడుతుందని తెలిపారు .ఈ తరుణంలో విద్యారంగంలో వస్తున్న మార్పులు విద్యార్థులకు తెలియపరుస్తూ విద్యార్థిలోకానికి చైతన్యం పర్చడం కోసం ఆగస్టు 26,27,28 తేదీలలో మూడురోజుల పాటు ఉద్యమాల గడ్డ కొత్తగూడెం జిల్లాలో ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర మూడో మహాసభలను నిర్వహించడం జరగుతుందని దీనిని విజయవంతంచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కాసరబోయిన రవితేజ, ముంజ పూర్ణచందర్, కసరాజు చందు కోట రజనీకాంత్, మాచర్ల రాజు, ప్రణయ్, శివ, రాకేష్, రానదీప్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



## దళిత బంధుతో వారి జీవితానికి వెలుగు తొవ్వలు

### -ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

*ఖిలావరంగల్, ఆగష్టు 25, ప్రభాతవార్త*

37వ డివిజన్ ఖిలా వరంగల్‌లో దళితబంధు పథకం ద్వారా మంజూరైనయూనిట్లతో లబ్ధిదారుడు నలిగంటి నవీన్ ఏర్పాటు చేసుకున పింకి ఈవెంట్స్ (డీజే అండ్, లైటింగ్, సౌండ్స్)ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు అందించడమే సిఎం కేసీఆర్ లక్ష్యయమని తెలంగాణ ప్రభుత్వం, కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం దళితబంధు అని ప్రతి దళిత కుటుంబానికి అందించే వరకు పథకం కొనసాగుంతుందన్నారు. ఈ పథకం ముఖ్య ఉద్దేశం ప్రతి దళిత కుటుంబం రాష్ట్రంలో ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి, అమరవీరుల స్థూపానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ బోగి సువర్ణ సురేష్, 34వ డివిజన్‌కార్పోరేటర్ దిడ్డికుమారస్వామి, 38వ డివిజన్ కార్పోరేటర్ బైరబోయిన ఉమా దామోదర్ స్థానిక తెరాస నాయకులు ఎల్లయ్య, ఉల్పత్, రాజారాం, శ్రీను, ప్రతాప్, రాజేష్, అరుణ్, అజయ్, అకిల్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



జనగామ వార్త



## బచ్చన్నపేట రోడ్డుపరిస్థితి మరీ అధ్వాన్నం



బచ్చన్నపేట, ప్రభాతవార్త:

బచ్చన్నపేట నుంచి చేర్యాల వెళ్లే రోడ్డు దుద్దెడ క్రాసింగ్ వరకు వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పోతున్నారని, రోడ్లు మొత్తం గుంతలు, గాట్లు చూడడానికి భయంకరంగా ఉందని, వారినికి ఒకరో ఇద్దరో రోడ్డుమీద ప్రాణాలు వదలుతున్నారని మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు వంచ వెంకట్‌రెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి అన్నారు. మన ఎమ్మెల్యేచేర్యాల,కొమురవెల్లికి వెళ్లే దారి వెల్దండ, లద్దునూరు నుంచి వెళ్లే బదులు బచ్చన్నపేట నుంచి వెళ్లితే ఇక్కడ ఉన్న పరిస్థితి తెలుస్తదన్నారు. నాలుగులైన్ల రోడ్డు అని చెప్పి ఇక్కడ దాదాపుసంవత్సరం నుంచి కనీసం ప్యాచ్ వర్క్‌కూడా చేయకపోవడం దారుణం అన్నారు. ఆయన అభివృద్ధి మొత్తం ఇక్కడే కనపడుతుందని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే చొరవ తీసుకుని రోడ్డుకు ప్యాచ్‌వర్క్ అయిన చేయించాలని లేకపోతే కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో దాచెపల్లి రాజయ్య, చెరుకూరి శ్రీనివాస్, నర్సింగరావు, రాగిరి సత్తయ్య, నర్సింహులు, నరేష్, బాలరాజు పాల్గొన్నారు.

## సోమన్న ఆలయంలో కుంకుమార్చన



పాలకుర్తి, ఆగస్టు26, ప్రభాతవార్త:

పాలకుర్తిలోని శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రావణమాసం వార్షికోత్సవంలో భాగంగా శుక్రవారం స్వామివారికి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించారు. పార్వతి అమ్మవారికి పంచామృత అభిషేకం, శ్రీలలితా సహస్ర పారాయణం, శ్రీచండి హవనం, బిల్వార్చన, కుంకుమార్చన వైభవంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయం సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవోనందూరి రజనీకుమారి, ఆలయ ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## గంగాపురం ఎస్సీకాలనీలో బోరు ఏర్పాటు

బచ్చన్నపేట, ఆగస్టు26, ప్రభాతవార్త:

గంగాపురం గ్రామ ఎస్సీకాలనీలో నీటివసతి కోసం బచ్చన్నపేట ఎంపీపీ బావండ్లనాగజ్యోతి కృష్ణంరాజు స్పందించి వెంటనే గ్రామ సర్పంచ్ బందారం సుశీల ఆధ్వర్యంలో ఎస్సీకాలనీలో బోర్ వేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పిట్టల శ్రీహరి, వార్డుసభ్యులు నర్సింహులు, మహేందర్, తెరాస గ్రామ అధ్యక్షుడు చంద్రశేఖర్, నాయకులు సదానందం, సాయికుమార్, నర్సింహులు, భాస్కర్‌రెడ్డి, యాదవరెడ్డి, రాములు, నర్సయ్య, రమేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## జిల్లా ఆస్పత్రిలో దాడిలోగాయపడిన రాజును పరామర్శించిన ఎమ్మెల్యే



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:

జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని జఫర్‌గడ్ మండలం కూనూరు గ్రామంలో శుక్రవారం బీజేపీ నాయకుల దాడిలో గాయపడిన గ్రామ టీఆర్ఎస్ పార్టీ నాయకుడు చాగంటి రాజు జనగామ జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య, జిల్లా అధ్యక్షుడు సంపత్‌రెడ్డి పరామర్శించారు. ఈసందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ టీఆర్ఎస్ కార్యకర్తలపై రాళ్లు, రాడ్లు, కర్రలతో దాడులు చేయిస్తున్నాడని, కూనూరులో జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈఘటనతో బీజేపీ వైఖరి మరోసారి బయటపడిందని, ప్రజల్లో సానుభూతి పొందడానికి ఇలాంటి ఘటనలకు బీజేపీ పాల్పడుతున్నదని, అందిన వారిని వదలకుండా విచక్షణారహితంగా దాడిచేశారని, ఈఘటనలో పాల్గొన్న వారిని వదలమన్నారు. ఈ ఘటనపై విచారణ జరిపి దోషులుగా తేలిన వారిని వదనలమన్నారు. దాడిలో గాపడిన చాగంటిరాజుకు మెరుగైన చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు ఒక్క బీజేపీ కార్యకర్త ఇంజూరి అయినట్లు, దెబ్బలుతిన్నట్లు ఎక్కడ ఏఊరిలో అయినా చూశామా అని ప్రశ్నించారు. కూనూరు గ్రామంలో గతంట బీజేపీ మండల ఉపాధ్యక్షుడిగా ఉన్న చాగంటిరాజుపై దాడి సరైందికాదని, దీనికి టీఆర్ఎస్‌పార్టీ సమాధానం చెపుతుందన్నారు.

## నేడు గణేష్‌మండపాల నిర్వాహకులచే సమావేశం

జనగామ కల్చరల్, ఆగస్టు26, ప్రభాతవార్త:

విశ్వహిందూ పరిషత్ గణేష్ ఉత్సవ సమితి నిర్వహిస్తున్న సామూహిక గణేష్ నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకుని శనివారం స్థానిక సంతోషి మాత దేవాలయంలో మధ్యాహ్నం 12గంటలకు గణేష్ మండపాల నిర్వాహకులచే సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఉత్సవ సమితి జిల్లా అధ్యక్షులు మంచాల రవీందర్ తెలిపారు. సమావేశానికి జనగామ పట్టణంలోని గణేష్ మండపాల నిర్వాహకులు అధ్యక్ష, కార్యదర్శులు తమ విధిగా తప్పనిసరిగా హాజరు కావాల్సిందిగా కోరారు. అలాగే గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్న ప్రతీ ఒక్క మండప నిర్వాహకులు ముందుగా తమవద్ద పేరునమోదు, సామూహిక నిమజ్జనానికి కావాల్సిన ఏర్పాట్లుకూడా ప్రభుత్వం వారికి వివరించడం జరుగుతుందన్నారు. అందరూ ఒకే సమయానికి ఏ విధంగా అయితే ప్రతిష్ఠాపన కార్యక్రమాలు నిర్వహిస్తారో అదే విధంగా నిమజ్జనానికి కూడా ఒకేరోజు చేయాలని తెలిపారు.

## కార్మిక కోడ్ బిల్లులను రద్దుచేయాలి

లింగాలఘణపురం, ఆగస్టు26, ప్రభాతవార్త:

అనేక దశాబ్దాలుగా ప్రజలకు ఎంతో సేవలు అందించిన ప్రభుత్వరంగ సంస్థలన్నింటిని దేశ సహజవనరులను పెద్దపెద్ద పెట్టుబడిదారులకు కట్టబెడుతున్న బీజేపీ కేంద్ర ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం త్వరలోనే చెబుతారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు ఎండి.అబ్బాస్ అన్నారు. లింగాలఘణపురం మండలకేంద్రంలోసీపీఎం పార్టీ రాజకీయ శిక్షణ తరగతులు రెండవరోజు వర్తమాన రాజకీయాలుఅనే అంశంపై బోధించారు. దేశంలో ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, కార్మికులు అనేక దశాబ్దాలపాటు పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాసే కార్మిక కోడ్ బిల్లులను రద్దుచేయాలని, 12గంటల పని విధానాన్ని రద్దుచేసి ఎనిమిది గంటల పనివిధానాన్నే కొనసాగించాలని కోరారు. పెరుగుతున్న నిత్యావసర ధరలు తగ్గించడం కోసం ముఖ్యంగా వంటగ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు తగ్గించడంకోసం చర్యలు తీసుకోవాలన్నారు.




## జూనియర్ కాలేజీలోని సమస్యలను పరిష్కరించాలి

స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు26, ప్రభాతవార్త:

తెలంగాణయూత్ కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో నెలకొన్న సమస్యలను వెంటనేపరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ కాలేజీ ఆవరణలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్‌ప్రెసిడెంట్ బస్వగాని అనిల్‌గౌడ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1654గెస్ట్ లెక్చరర్‌పోస్టుల రెన్యువల్‌తోపాటు కాంట్రాక్టు లెక్చరర్ల క్రమబద్ధీకరణ చేయాలన్నారు. అదేవిధంగా కాలేజీలో లెక్చరర్ల కొరత భర్తీచేయాలని, స్కాలర్‌షిప్పులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్‌చేశారు. ప్రభుత్వం స్పందించి కాలేజీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో యూత్‌కాంగ్రెస్ తరుపున పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి కోరుకుప్పుల మధుగౌడ్, యూత్‌కాంగ్రెస్ వైస్‌ప్రెసిడెర్ తాటికాయల రాజేందర్, మండల యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు ఐలపాక శ్రీనివాస్, మండల యూత్‌కాంగ్రెస్ వర్కింగ్‌ప్రెసిడెంట్ మారపాక వసంత్, నాయకులు ప్రకాష్‌యాదవ్, రాకేష్, జోగురామచందర్, శోభన్‌బాబు, రాజేష్,రాజు, పాల్గొన్నారు.




## సంక్షేమ పథకాలకు దేశం బ్రహ్మరథం పడుతుంది

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలకు దేశం యావత్తు బ్రహ్మరథం పడుతున్నదని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. శుక్రవారం జనగామ జిల్లాకేంద్రంలోని ఎన్ఎంఆర్. గార్డెన్‌లో ప్రభుత్వం కొత్తగా మంజూరుచేసిన ఆసరా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో కేసీఆర్ చిత్రపటానికి పూష్పాభిషేకం చేపట్టి ప్రారంభించారు. పెన్షన్లకు ఎంపికచేసిన అర్హులైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, మున్సిపల్ కౌన్సిలర్లతోఒ కలిసి కార్డులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమంకోసం చేపట్టిన ఆసరా పెన్షన్ల కార్యక్రమం వృద్ధులకు ఎంతో మేలుచేకూరుస్తుందన్నారు. భిన్నత్వంలో ఏకత్వంగా స్వతంత్ర భారత వజ్రోత్సవాల ద్విసప్తాహ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నామన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలులో వివిధ రాష్ట్రాలు కితాబు ఇస్తున్నాయన్నారు. దేశసర్వతో ముఖాభివృద్ధికి సంక్షేమ పథకాలు అవసరమని, నేడు జనగామలో అర్హులైన 1126మందికి ఆసరా పెన్షన్‌కార్డులను పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో మధుమోహన్, మున్సిపల్ కమిషనర్ రవీందర్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.





## డేంజర్ జోన్ నివాస గృహాల సేకరణకు పిఎన్ ప్రకటన జారీ చేయాలి

### కాపురం నిర్వాసితులకు పునరావాసం కల్పించాలి

**మల్హర్‌రావు, ఆగష్టు 25, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన తాడిచర్లలోని టియస్ జెన్‌కో ఉపిరితల బొగ్గు గనికి 500మీటర్ల డేంజర్ జోన్ పరిధిలోని నివాస గృహాల సేకరణకు పిఎన్(పబ్లిక్ నోటిఫికేషన్)ను వెంటనే జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కాపురం, తాడిచర్ల భూనిర్వాసితుల కమిటీ అధ్యక్షుడు దండు రమేష్ ఆధ్వర్యంలో గురువారం భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాకు కలెక్టర్ కార్యాలయంలో వినతిని సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..ఏప్రిల్ 26న మండలకేంద్రమైన తాడిచర్లలోని మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా భూనిర్వాసితుల కమిటీతో పాటు స్థానిక ప్రజలతో పిఎన్ నోటిఫికేషన్ జారీ చేస్తామని మినిట్స్‌లో రాసుకొని హామీ ఇచ్చారని గుర్తు చేశారని కానీ నాలుగు నెలలు గడుస్తున్నా నేటికి కూడా గెజెట్ నోటిఫికేషన్ రాకపోవడంతో ఓపెన్ కాస్ట్ బొగ్గు గని పేలుళ్లతో అనేక ఇబ్బందులు పడుతున్నామని, అనేక రకాల వింత వ్యాధులకు గురై ఇబ్బందులు ఎదుర్కోంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. బ్లాస్టింగ్ పేలుళ్ల వల్ల తమ ఇంటి గోడలు బీటలు వారి కూలుతున్నాయని పేర్కొన్నారు.

ఓసిపిలో పూర్తిగా కల్పోయిన ఆదివాసీ గిరిజన గ్రామమైన కాపురం నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ, పునరావాసంలో తీవ్ర జాప్యం జరుగుతోందని వెంటనే ప్యాకేజీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. టియస్ జెన్‌కో భూములు కోల్పోయిన రైతులకు 82ఎకరాలకు ఇంత వరకు పరిహారం చెల్లించలేదని తెలిపారు. ప్రాజెక్టులో సగం భూములు కోల్పోయిన రైతులకు 82ఎకరాలకు ఇంత వరకు పరిహారం చెల్లించలేదని తెలిపారు. ప్రాజెక్టులో సగం భూములు కోల్పోయి మిగిలిన భూములు సేకరిస్తామని చెప్పి ఇంత వరకు మిగులు భూముల సేకరణకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే తాడిచర్ల కాపురం గ్రామాల భూనిర్వాసితుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో భూనిర్వాసితుల కమిటీ ప్రధాన కార్యదర్శి అక్కపాక సమ్మయ్య, ఉపాధ్యక్షులు బండి రాజయ్య, ఉపసర్పంచ్ చంద్రయ్య, నిర్వాసితులు కేసారపు చంద్రయ్య, అర్ని సత్యనారాయణ, రామిడి గట్టయ్య, బొబ్బిలి రాజు గౌడ్, పన్నాల ఓదేలు, రావుల మొగిలి, బండి స్వామి తదితరులు పాల్గొన్నారు.





## సురేష్ రాథోడ్ కుటుంబానికి న్యాయం చేయాలి

### బహుజన సమాజ్ పార్టీ డిమాండ్



**కాటారం, ఆగష్టు 25, ప్రభాతవార్త**

బిఎస్‌పి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు బాసర ఐఐటి విద్యార్థి సురేష్ రాథోడ్ కుటుంబానికి న్యాయం జరుగాలని డిమాండ్ చేస్తూ గురువారం కాటారం మండలకేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ బొడ్డు రాజబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో నియోజకవర్గ ఇంచార్జ్ కందుగుల రాజన్న, నియోజకవర్గ అధ్యక్షుడు రామిళ్ల రాకేష్, కాటారం మండల కన్వీనర్ బొడ్డు రాజబాబులు మాట్లాడారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో విద్య వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని, సిఎం కేసిఆర్ బహుజన, పేద విద్యార్థుల చదువులను దూరం చేస్తున్నారని, బాసన ఐఐటికీ కనీస సౌకర్యాలు కల్పించకపోవడం చాలా బాధకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఐఐటీ బాసరలో సురేష్ రాథోడ్ మరణించడం చాలా బాధకరమైన విషయమని, దీనికి ప్రభుత్వమే నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆత్మహత్యకు గురైన సురేష్ రాథోడ్ కుటుంబానికి రూ.50లక్షలు నష్టపరిహారం ప్రభుత్వం అందజేయాలని, కేసిఆర్ ఐఐటీ బాసరకు వచ్చి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో బిఎస్‌పి జిల్లా కోశాధికారి బొడ్డు రాజ్ కుమార్, యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు, కాటారం అంబేద్కర్ సంఘం మండల కన్వీనర్ ఇసునం మహేందర్ తదితరులు ఉన్నారు.

## ప్రజల సంక్షేమ వారధులుగా పాత్రికేయులు : ఎమ్మెల్యే సతీష్

### తెలంగాణ ఏర్పాటులో పాత్రికేయుల పాత్ర మరువలేనిది : జడ్పీ చైర్మన్

### భీమదేవరపల్లి ప్రెస్‌క్లబ్ ప్రారంభ వేడుక



**భీమదేవరపల్లి, ఆగష్టు 25, ప్రభాతవార్త**

ప్రజల సంక్షేమ వారధులుగా ఆనతి కాలంగా పాత్రికేయుల పాత్ర ఎంతో ఉందని హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ బాబు పేర్కొన్నారు. బుధవారం భీమదేవరపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా తాళ్లపల్లి సురేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెలేనయ జడ్పీ చైర్మన్ భీమదేవరపల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయం ముల్కనూర్ తెలంగాణ స్థూపం వద్ద ప్రారంభించిన అనంతరం ఎమ్మెలేనయ సతీష్‌బాబు మాట్లాడుతూ సమాచార సేకరణ సమాచార పంపిణీ మహాభారత కాలం నుంచే ప్రెస్ ప్రారంభమైందని పేర్కొన్నారు. పాత్రికేయులు అందరూ కలిసి కట్టుగా ఉండి ప్రెస్‌క్లబ్‌ను ప్రారంభించుకోవడం ఆనందం వ్యక్తం చేశారు .జిల్లా మండల అధికారులతో మాట్లాడి ప్రెస్ క్లబ్ స్థలం భవనం పాత్రికేయులకు నివేశన స్థలాలు సాధ్యమైనంత తొందరగా అందించడంలో కృషి చేస్తామని మంచి మనసుతో హామీ ఇచ్చారు. అనంతరం జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమకారులతో సమానంగా పాత్రికేయులు తెలంగాణ ఏర్పాటు కోసం అహర్నిశలుకృషి చేశారని పాత్రికేయుల పాత్రమరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత రమేష్ జడ్పీటీసీ వంగ రవి వైస్ఎంపీపీ ఏగ్రా ఎమ్మార్వో ఉమా ఎంపీడీఓ ఎల్ భాస్కర్ జిల్లా కో ఆప్షన్ సభ్యుల అధ్యక్షులు షరీఫుద్దీన్ జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు మండల సురేందర్ సర్పంచ్‌ల ఫోరం అద్యక్షులు గూడెల్లి రాజిరెడ్డి ముల్కనూర్ గ్రామ సర్పంచ్ మాడుగుల కొమురయ్య ముల్కనూర్ ఎంపీటీసీ అప్పని పద్మ, భిక్షపతి, బొల్లంపల్లి రమేష్ ఎస్సై ప్రవీణ్ కుమార్ మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, ముల్కనూర్ పంచాయితీ కార్యదర్శి పూర్ణచందర్ వంగర పంచాయితీ కార్యదర్శి గుడికందుల మధు వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఎంపీటీసీలుమండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన కార్మికున్ని పరామర్శించిన సంపత్

**మామునూర్, ఆగష్టు 25, ప్రభాతవార్త**

భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం (బీఎన్ఆర్‌కేఎస్) సభ్యుడు కనకయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో చికిత్స పొందుతూ ఉన్న విషయం తెలుసుకున్న బీఎన్ఆర్‌కేఎస్ రాష్ట్ర నాయకుడు వేములకొండ సంపత్, హన్మకొండ జిల్లా కమిటీ కన్వీనర్ మూల వీర నర్సింహులు, కో కన్వీనర్‌లు అంకమ్ రావు, అజీముద్దీన్, వెళ్లి పరామర్శించడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా కమిటీ నుంచి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని కనకయ్య కుటుంబానికి సంపత్ తెలియజేశారు.






## కాంగ్రెస్‌లో చేరిన మహాముత్తారం వార్డు సభ్యుడు



**మహాముత్తారం, ఆగష్టు 25, ప్రభాతవార్త**

మహాముత్తారం గ్రామ పంచాయతీ 1వ వార్డు సభ్యుడు పూనెం రాంబాబు డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో గురువారం చేరారు. రాంబాబును కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతించారు. ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చేస్తున్నా అభివృద్ధిని చూసి పార్టీలో చేరినట్లు వారు ప్రకటించారు. ఈకార్యక్రమంలో భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, 3వ వార్డు సభ్యులు దామరకుంట తిరుపతి, ఆత్కూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా అల్లుబాక సుజాత

**కాటారం, ఆగష్టు 25, ప్రభాతవార్త**



జాతీయ చేనేత ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీలోకి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు డా.అల్లుబాక సుజాతను చేనేత రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలుగా నియమించినట్లు జాతీయ చేనేత ఐక్య వేదిక అధ్యక్షులు రాపోలు వీర మోహన్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..సమాజ సేవకు ముందు వరుసలో ఉండే అల్లుబాక సుజాత నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని పేర్కొన్నారు. ఈఅవకాశం కల్పించిన అధ్యక్షులు రాపోలు వీర మోహన్‌తో పాటు అందరికీ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మాదిగలు బీజేపిని తరిమికొట్టాలి

### వ్యవస్థాపక అధ్యక్షుడు మైస ఉపేందర్

**ధర్మసాగర్, ఆగష్టు 25, ప్రభాతవార్త**

ఎస్సీ రిజర్వేషన్ చేస్తామని బీజేపి కేంద్ర ప్రభుత్వం నమ్మించి మోసం చేసిందని, మాదిగలు బీజేపిని తరిమికొట్టాలని, మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులుమైస ఉపేందర్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన మాదిగ హక్కుల పరిరక్షణ సమితి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వ్యవస్థాపక అధ్యక్షులుమైస ఉపేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మాదిగలను మోసం చేసిన కేంద్ర బీజేపి ప్రభుత్వానికి మాదిగలు తగిన బుద్ధిచెబుతారన్నారు. మాదిగలకు వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణచేస్తామని హామీ ఇచ్చిన మాట తప్పిందని, రాబోయే రోజుల్లో తెలంగాణలోని మాదిగలను ఏకతాటిపైకి తీసుకువచ్చి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా దార రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ నాపై నమ్మకంతో పెద్ద బాధ్యతను ఇచ్చిన వ్యవస్థాపక అధ్యక్షులుమైస ఉపేందర్‌కి రాష్ట్ర కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరు బాబు, నాయకులు ప్రశాంత్, బాబు, శివ,కిషోర్, రంజిత్ పాల్గొన్నారు.



# జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## కవితపై ఆరోపణల పట్ల నిరసన



**భూపాలపల్లి, ఆగస్టు25, ప్రభాతవార్త**

తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితపై బీజేపీ నాయకులు చేసిన అసత్యపు ఆరోపణలను ఖండిస్తున్నట్లు తెలంగాణ జాగృతి భూపాలపల్లి నియోజక వర్గ అధ్యక్షులు చిందం కిరణ్ వెల్లడించారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎంఎల్‌సి కవితపై అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదని, తెలంగాణ సమాజం కోసం పనిచేస్తున్న కల్వకుంట్ల కవితపై అనవసరపు ఆరోపణలు చేయటం బీజేపీ నాయకులకు సరికాదని, భవిష్యత్‌లో ఇటువంటి నిరాదార ఆరోపణలు చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బొనగాని రమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గాజుల రవీందర్, నాయకులు బైరెడ్డి శ్యాంసుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి



**భూపాలపల్లి, ఆగస్టు25, ప్రభాతవార్త**

పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమంను చేపట్టారు. ఈ కార్యక్రమంకు సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత కొన్నేళ్ల నుండి పోడు చేసుకుంటున్న వారికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార ్యక్రమంకు కుడుదుల వెంకటేష్, కుంట ఉప ్ఎలయ్య, మూగల బ్రహ్మయ్య, రెడ్డి సమ్మయ్య, తురక తిరుపతమ్మ, సారయ్య, నరసయ్య, సమ్మయ్య, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులుమంజూరు

**వేలేరు, ఆగష్టు 25, ప్రభాతవార్త**

మండలంలోని పీచర గ్రామంలో గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి నిధులుమంజూరు చేశారు. ఈ మేరకు గురువారం పీచర గ్రామానికి చెందిన గౌడ సంఘం నాయకులకు రూ. 4.99 లక్షల ప్రొసీడింగ్ కాపీని అందజేశారు. ఈసందర్భంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సహకరించి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి గౌడ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలోమారబోయిన రాజు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత డ్రైవింగ్ శిక్షణకు మంచి స్పందన

**భూపాలపల్లి, ఆగస్టు25, ప్రభాతవార్త**

జిఎం ఆర్ఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని టిఆర్ఎస్ భవన్‌లో ఏర్పాటు చేయగా అధిక సంఖ్యలో యువత హాజరయ్యారు. ఈ కార్యక్రమంను ట్రస్టు జనరల్ సెక్రటరి గండ్ర గౌతమ్‌రెడ్డి ప్రారంభించగా మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించగా, జిల్లా నలుమూలలకు చెందిన యువతి యువకులు అధిక సంఖ్యలో హాజరు కాగా ఉచిత డ్రైవింగ్ శిక్షణ కోసం సుమారు వేయి మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు టిఆర్ఎస్ జిల్లా నాయకులు బుర్ర రమేష్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు




దేవరముత్తు, రవి, దేవేందర్‌రెడ్డి, దుండ్ర మల్లేష్, రాకేష్ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



### సమ్మిరెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

**చిట్యాల, ఆగష్టు 25, ప్రభాతవార్త**

మండలంలో వివిధ కారణాలతో మృతి చెందిన కుటుంబాలను ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి గురువారం పరామర్శించారు. జడల్‌పేట గ్రామానికి చెందిన రైతు సేవా సంఘం మండల అధ్యక్షుడు నల్ల సమ్మిరెడ్డి గుండెపోటుతో మరణించగా ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదే గ్రామానికి చెందిన భయగాని మొగిలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండలకేంద్రానికి చెందిన వెల్దండి సరోజన అనారోగ్యంతో మృతి చెందగా మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఎస్సీకాలనీకి చెందిన మృతురాలు గుర్రం రాజమ్మ కుటుంబ సభ్యులను జెడ్పీటీసీ గొర్రె సాగర్ పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

**సమ్మిరెడ్డి మృతి తీరనలి లోటు**

రైతు సమితి మండల అధ్యక్షుడు నల్ల సమ్మిరెడ్డి మృతి టిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమనా రెడ్డి అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈపరామర్శలలో ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి, జెడ్పీటీసీ గొర్రె సాగర్, పిఏసిఎస్ ఛైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, ఎంపిటీసీ కట్కూరి పద్మ-నరేందర్, మండల పార్టీ అధ్యక్షుడు ఆరెపల్లి మల్య, యూత్ మండల అధ్యక్షుడు తౌటం నవీన్, సర్పంచ్‌లు కామిడి రత్నాకర్ రెడ్డి, దామరబోయిన నారాయణ రావు, ఉపసర్పంచ్ శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి యేరుకొండ రాజేందర్, నాయకులు అల్లం రవీందర్, గుండ రవీందర్, చింతల రమేష్, పిట్ట సురేష్ బాబు, పెరుమాండ్ల రవీందర్, మెరుగు సారగంపాణి, గుజ్జ భీమ్‌రావు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## 'వార్త' ఫోటో గ్రాఫర్ కుటుంబానికి పరామర్శ

**భూపాలపల్లి, ఆగష్టు 25, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా 'వార్త' ఫోటో గ్రాఫర్ ఇమ్రాన్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో ఇంచార్జ్ గైని రమేష్ కుమార్, భూపాలపల్లి ఆర్సీ ఇంచార్జ్ ఎలగొండ రాజేంద్ర ప్రసాద్ మరియు జిల్లాలోని వార్త పాత్రికేయులు గురువారం పరామర్శించారు. ఈసందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం ఆర్థిక చేయూతనందించారు. ఈపరామర్శలో మహాముత్తారం, మల్హార్‌రావు, రేగొండ, భూపాలపల్లి(కోల్‌బెల్ట్) పాత్రికేయులు కండెల రామ్‌చందర్, ముడితనపల్లి



ప్రభాకర్, అక్కల రమేష్, రొడ్డ సంజీవ్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌ల పంపిణీ



### పాల్గొన్న కార్పోరేటర్, మట్టేవాడ సీఐ

**పోచమ్మమైదానం, ఆగష్టు 25, ప్రభాతవార్త**

ప్రముఖ గోల్డ్ సంస్థ ముత్తూట్ మినీ ఫైనాన్సియర్స్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో సీఎస్ఆర్ (కార్పోరేషన్ సోషల్ రెస్పాన్సిబిలటీ) కార్యక్రమంలో భాగంగా గ్రేటర్ వరంగల్ జిఆల్ల తూర్పు నియోజక వర్గంలోని మట్టేవాడ ప్రభుత్వం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగ్‌లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 24వ డివిజన్ కార్పోరేటర్ ఆకుతోట తేజస్వీ శిరీష్, వరంగల్ మట్టేవాడ సీఐ రమేష్ కుమార్, ముత్తూట్ మినీ ఫైనాన్స్ వారు సుమారు వందమంది పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని పేద విద్యార్థులకు వారికి కావాల్సిన స్కూల్ బ్యాగ్‌లు ఉచితంగా అందజేయడం చాలా గొప్ప కార్యక్రమమని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ముత్తూట్ మినీ ఫైనాన్స్ లిమిటెడ్ రీజనల్ మేనేజర్ నిరంజన్ కుమార్ పటేల్, శాఖమూరి నవీన్, రాయల ప్రసాద్ సిబ్బందిని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మట్టేవాడ ప్రాథమిక ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తెలంగాణ రాష్ట్ర సమితి 32వ డివిజన్ ప్రెసిడెంట్ పొగాకు సందీప్, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

**పోచమ్మమైదానం, ఆగష్టు 25, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ మహానగరం తూర్పు నియోజకవర్గంలో గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ వరంగల్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో రామన్నపేట హంటర్ రోడ్డు ఆర్యవైశ్య హైస్కూల్ విద్యార్థులకు లయన్ బరుపాటి నర్సింహరావు సహకారంతో స్కూల్ బ్యాగ్స్‌లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన లయన్ గడ్డం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులకు లయన్స్ ఎప్పుడు అండగా ఉంటారని స్పోర్ట్స్ క్లబ్ చేస్తున్న సేవలను కొనియాడారు. స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు అప్పరాజు రాజు మాట్లాడుతూస్పోర్ట్స్ క్లబ్ ద్వారా పేద మెడికల్ విద్యార్థులను చదివిస్తున్నామని మీరుకూడా భవిష్యత్తులో చక్కగా చదువుకొని వృద్ధిలోకి రావాలని విద్యార్థులకు మార్గనిర్దేశనం చేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్




క్లబ్ అధ్యక్షులు అప్పరాజు రాజు, ఉపాధ్యక్షులు ఉదయ భాస్కర్, రావుల భాను, కోశాధికారి గుండేటి రమణయ్య, జాయింట్ సెక్రటరీ ఆర్‌కే రాజు, పోశాల సురేందర్, సింగ స్టీఫెన్, ఆపద్బాంధు క్లబ్ అధ్యక్షులు ఆడెపురమేష్, వారియర్స్ క్లబ్ ప్రతినిధి గంగిశెట్టి హరినాథ్, స్కూల్ హెడ్ మాస్టర్ చారి, కరస్పాండెంట్ రాజేశ్వర్ రావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నాలుగు లేబరు కోడ్‌లను రద్దు చేయాలి

**- ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి హలావత్ లింగ్యా నాయక్**

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 25, (ప్రభాతవార్త):

రాష్ట్ర ప్రభుత్వం నాలుగు లేబరు కోడ్‌లను అమలు చేయకుండా రద్దు చేయాలని ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి హలావత్ లింగ్యా నాయక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబరు కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ నేడు తిరుపతిలో జరిగే సమావేశాలను ఆ రాష్ట్ర ప్రభుత్వం బహిష్కరించాలని, అలాగే రాష్ట్రంలో కూడా అమలు చేయకుండా ప్రభుత్వం చూడాలన్నారు. కార్మికులకు సంబంధం లేకుండా ఏకపక్ష నిర్ణయాలు ప్రభుత్వాలు తీసుకోవడం వలన కార్మికులకు నష్టం జరిగే ప్రమాదం ఉంటుందని అందుకు ప్రభుత్వాలు ఇలాంటి నిర్ణయాలు మానుకోవాలని డిమాండు చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో అధికారికి సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండీ జబ్బార్, లక్ష్మయ్య, ఐలయ్య, యాకాంబ్రం, సురేష్, వేణు, శ్రీనివాస్, పుల్లయ్య, అన్వేష్, కమలాకర్, ఎల్లమ్మ, సుజాత, జయమ్మ, శ్యామల, తదితరులు ఉన్నారు.




# మున్సిపాలిటీ శివారు కాలనీలలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలి

మహబూబాబాద్, ఆగస్టు 25, (ప్రభాతవార్త):

జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో ఉన్న శివారు కాలనీలు, తండాలలో వీధి దీపాలు గత కొద్ది రోజుల నుండి వెలగడం లేదని అందుకు మున్సిపల్ అధికారులు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ గురువారం మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, కమీషనర్ ప్రసన్న రాణీలకు వినతి పత్రం అందచేశారు. అనంతరం మాజీ జెడ్పీటీసి జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని సైడు కాలువలు, పైపు లైన్లు, విద్యుత్ స్థంభాలు సరిగ్గా లేకపోవడం వలన పట్టణ ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుగులోతు వెంకట్ నాయక్, తిప్పర్తి శ్రీధర్, చెన్నా సీతారాములు, కర్ణాకర్, వీరభద్రం, భూక్యా లాలు, నరేష్, బాలాజీ, తదితరులు ఉన్నారు.



# బిజెపి మతపరమైన విద్వేషాలతో రెచ్చగొడుతుంది

**- మాజీ ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**

మహబూబాబాద్, ఆగస్టు 25, (ప్రభాతవార్త):

దేశంలో బిజెపి పార్టీ ఒక మతపరమైన విద్వేషాలతో ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేసి 75 సం॥ల స్వాతంత్ర్యాన్ని నీరు కారుస్తుందని మాజీ ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని బాలాజీ గార్డెన్స్‌లో సిపిఐ జిల్లా 2వ మహాసభను నిర్వహించారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం భావ ప్రకటితమైన స్వేచ్ఛ లేకుండా దేశ సంపదను కొల్లగొడుతూ అవినీతికి పరాకాష్ట కాస్తుందన్నారు. మునుగోడు ఉప ఎన్నిక బిజెపి చేస్తున్న రాజకీయమేనని కావాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేని రాజీనామా చేయించారని, మునుగోడులో బిజెపిని ఓడించడమే మా ప్రధాన ధ్యేయమన్నారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి పార్టీని తప్పకుండా ఓడిస్తామని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయ సారధి, నాయకులు పడాల దేవయ్య, బి. అజయ్, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.




# వీఆర్ఏల బాధలు ప్రభుత్వానికి పట్టవా?

**- వీఆర్ఏల సంఘం కో చైర్మన్ కూరాకుల శ్రీవాత్సవ**

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 25, (ప్రభాతవార్త):

రాష్ట్ర వ్యాప్తంగా గత 32 రోజుల నుండి గ్రామీణ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న వీఆర్ఏల సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ సమ్మె చేస్తున్న కనీసం ఆలోచన చేయకపోవడం ప్రభుత్వానికి తగదని వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షులు బెజ్జం భరత్ కుమార్, కో చైర్మన్ కూరాకుల శ్రీవాత్సవ, జిల్లా వైస్ చైర్మన్ గుర్రాల విద్యాసాగర్‌లు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా రోడ్డు మీద వంటావార్పు నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు, శ్రీనివాస్, సతీష్, ప్రభాకర్, చంద్రశేఖర్, బాలక్రిష్ణ, వీరస్వామి, కవిత, రమాదేవి, విజయ, రామక్క, భరత్, తదితరులు పాల్గొన్నారు.



# పంట నమోదు పరిశీలన

పెద్దవంగర,ఆగష్టు 25,(ప్రభాతవార్త

రైతులు వివిధ ప్రయోజనాలు పొందేందుకు ఈ నెలాఖరులోపు ఈ పంట నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ జిడిపి మేకల గోవింద్, జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రు నాయక్ తెలిపారు.మండలంలో ఈ పంట నమోదును గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పంటల క్రయవిక్రయాలు జరిపే సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద పంట నమోదు చేసుకోవాలన్నారు.పంటల భీమా పథకం లబ్ధి పొందడంతో పాటు రైతు భరోసా పథకం ద్వారా ప్రభుత్వం అందించే వివిధ పథకాలు పొందడం బ్యాంకు రుణాలు,ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రభుత్వం ద్వారా పెట్టుబడి రాయితీ,పండించిన పంట అమ్ముకం వంటి ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు.తక్షణం ప్రతి రైతు నెలాఖరులోపు తమ వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మరిపెడ డివిజన్ ఏడిఏ శోభన్‌బాబు,వ్యవసాయ అధికారి కుమార్,వ్యవసాయ విస్తరణ అధికారి చందన తదితరులు పాల్గొన్నారు.






# రహదారి సౌకర్యం లేక నిరుపయోగంలో స్మశానవాటిక

గార్ల, ఆగష్టు25 (ప్రభాతవార్త):

నిర్మాణం చేపట్టి సంవత్సర కాలం పూర్తికావస్తున్నా చుట్టు పంట పొలాలు ఉండి వెళ్ళడానికి రహదారి మార్గం లేకపోవడంతో స్మశాన వాటిక నిరుపయోగంలో ఉందని అధికారులు శ్రద్ధ చూపి రహదారి సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని పంచాయితీ పరిధిలోని ప్రతి గ్రామంలో స్మశాన వాటికను నిర్మాణం చేపట్టేవిధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. మండల పరిధి గోపాలపురం పంచాయితీలో గోపాలపురం గ్రామంలో ప్రభుత్వ స్థలంలో గ్రామపంచాయితీ ఆధ్వర్యంలో 12లక్షల అంచనా వ్యయంతో నిర్మాణం చేపట్టారు, కాని గ్రామంలో ఎవరైనా చనిపోతే దహన సంస్కారం స్మశాన వాటికకు వెళ్ళడానికి రహదారి సౌకర్యం లేకపోవడంతో గత్యంతరం లేక రోడ్డుపక్కనే, చెరువు అలుగు సమీపంలోనే కార్యక్రమాలు చేస్తున్నట్లు గ్రామస్తులు వాపోతున్నారు. స్మశాన వాటిక ప్రక్కనే పంచాయితీ నర్సరీ కూడ ఉందని పొలాలలో పంటలు వేయడంతో నర్సరీ నుండి మొక్కలను గ్రామంలో పంచాలన్నా వాహనం వెళ్ళడానికి మార్గం లేకపోవడం దురదృష్టకరమని, లక్షల రూపాయలు వెచ్చించి నిర్మాణం చేపట్టి ఉపయోగం లేకపోవడంతో చుట్టు పిచ్చిమొక్కలు, పొదలు విపరీతంగా పెరిగిపోయాయని ఇప్పటికైనా మండల అధికారులు స్పందించి సమీప రైతులతో సంప్రదింపులు చేసి రహదారి మార్గ ఏర్పాటుకు కృషి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



**ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళాము:**

స్మశాన వాటిక నిర్మాణం పూర్తి చేసుకుందని కాని రహదారి సౌకర్యం లేకపోవడం ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతాయని సమీపం పంటపొలాల రైతులను సంప్రదించి మాట్లాడామని అయిన ఫలితం లేకుండా పోయిందని, అంతేకాకుండా అనేక పర్యాయాలు అధికారుల దృష్టికి తీసుకెళ్ళి రహదారి ఏర్పాటుకు కృషి చేయాలని కోరడం జరిగిందని సర్పంచ్ భూక్య భారతి తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు మాగ్రామ సమస్యపై దృష్టి సారించి సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని సర్పంచ్ కోరారు.

# పేదలకు ఆసరగా సీయం సహాయ నిధి

పెద్దవంగర,ఆగష్టు 25,(ప్రభాతవార్త

పేదలకు ఆసరగా సీయం సహాయ నిధి ద్వారా ప్రభుత్వం అదుకుంటుందని మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు.గురువారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సాయ సహకారాలతో గట్లకుంట, అవుతాపురం గ్రామాలకు చెందిన చింత ప్రభాకర్‌కు 17500,రాసాల రేణుకకు 47500 రుపాయాల చెక్కులను ఆయన అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద,మధ్య తరగతి ప్రజలకు సీయం సహాయ నిధి వరంగా మారిందన్నారు.సీయం కేసీఆర్ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్ ,గట్లకుంట సర్పంచ్ చింతల భాస్కర్ ,మండల కోఆప్షన్ మెంబర్ ముజీబుద్దీన్, నాయకులు గాజుల ప్రసాద్,రాజు యాదవ్,రమేష్,శ్రీనివాస్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## విఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి



నెల్లికుదురు,ఆగష్టు 25,ప్రభాతవార్త

ఐకేపి విఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని విఓఏల జేఏసీ జిల్లా నాయకులు గడ్డల అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం విఓఏల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన ఛలో హైద్రాబాద్ మహాధర్నాకు మండల విఓఏలు తరలివెళ్ళారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...గత అనేక సంవత్సరాలుగా చాలిచాలనీ వేతనాలతో కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా తమకు రూ.26వేల గౌరవ వేతనం నేరుగా బ్యాంక్ అంకౌంట్లో జమచేయాలన్నారు.ఉద్యోగ భద్రత కల్పిస్తూ,అర్హులైన వారిని సిసిలుగా పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుగులోతు హన్మంతు,సంంఘం బాద్యులు బానోతు రమేష్ నాయక్, కవిత, బండి మంజుల,హైమ,రాధిక,గట్టు అశోక్, ఉషా, నరేష్లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులు



లింగాలఘణపురం, ఆగస్టు25, ప్రభాతవార్త:

నరేంద్రమోడీ పాలన దేశానికి ప్రమాదకరం అని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. మండలకేంద్రంలో సీపీఎం పార్టీ రాజకీయ శిక్షణ తరగతులు గురు, శుక్రవారాలలో జరుగుతున్న సందర్భంగా మండలకేంద్రంలో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీపీఎం పార్టీ జెండాను సీపీఎం సీనియర్ నాయకులు గోసంగి శంకరయ్య ఆవిష్కరించారు. మండలకేంద్రంలో గౌడసంఘం భవనంలో మండల కార్యదర్శి బొడ్డుకరుణాకర్ ప్రిన్సిపాల్గా వ్యవహరిస్తుండగా, తరగతులకు ముఖ్యఅతిథిగా కనకారెడ్డి హాజరై మాట్లాడారు. ఎనిమిది సంవత్సరాలు నరేంద్రమోడీ పాలన దేశానికి ప్రమాదకరంగా మారిందని, ఇలాంటి బీజేపీ పాలనను అంతమొందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ప్రజలను కోరారు.కరోనాతో ప్రజలు పనులు కోల్పోయినా గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యావసర ధరలను పెంచి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. దేశంలో కలిసి ఉన్న ప్రజల మధ్యచిచ్చుపెడుతున్నారని, బీజేపీని అధికారంలోనుంచి దింపివేయాలని ప్రజలను మేధావులను విద్యావంతులను కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్య సేవలు



దుగ్గొండి, ఆగస్టు 25, ప్రభాతవార్త

ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్య సేవలు అందే విధంగా చేస్తామని ప్రాథమిక వైద్యాధికారి ప్రార్ధనలాలస అన్నారు.మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గిర్నిబావికి చెందిన సంధ్య రెండో కాన్పులో బాబుకు జన్మనిచ్చింది. ఈ సందర్భంగా ఆమెకు కేసిఆర్ కిట్టును అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు అయితే ఉచిత వైద్య సేవలు రవాణా సౌకర్యం పారితోషకం ప్రభుత్వమే అందజేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేసిఆర్ కిట్టును అందజేస్తుందన్నారు. నిరుపేద ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఇవో సాంబయ్య, సిహెచ్ఎన్ మేరి, స్టాఫ్ నర్సు సబిత, ఏఎన్ఎంలు భవాణి, విజయలక్ష్మి, ఆశా కార్యకర్త విజయలక్ష్మి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గొర్రెలకు బదులుగా నగదు జమచేయాలి



నెల్లికుదురు,ఆగష్టు 25,ప్రభాతవార్త

ప్రభుత్వం యాదవులకు అందచేస్తున్న గొర్రెలకు బదులుగా నగదు జమచేయాలని గొర్రెలు,మేఖల పెంపకందారుల సంఘం (జిఎంపిఎస్) మండల అధ్యక్షులు చిన్నాల కట్టమల్లు అన్నారు.గురువారం ఈ మేరకు మండల సంఘం ఆధ్వర్యంలో తమ విజ్ఞప్తిని స్థానిక జడ్పిటీసి మేఖపోతుల శ్రీనివాస్రెడ్డి లిఖిత పూర్వకంగా అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వం అర్హత కలిగిన యాదవులను గుర్తించి ముందుగానే వారి బ్యాంక్ ఖాతాలను తీసుకుని,నేరుగా ఖాతాల్లోకి జమచేసినట్లైయితే ఎక్కడివారు అక్కడి వాతావరణ పరిస్థితులకు తట్టుకునే గొర్రెలను కొనుగోలు చేసుకుని నష్టంపోకుండా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో యాదవ యూత్ అధ్యక్షులు నర్ర ఉమేష్ చంద్ర,నామాల మహేష్,నర్ర అశోక్,చిన్న చంద్రయ్య,సుధాకర్,సూరబోయిన యాకన్న,జక్కుల శ్రీను,కట్ల అనీల్,రమేష్,అశోక్,వెంకన్న,నవీన్,బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## జోడో యాత్రకోసం ప్రజలు ఎదిరిచూస్తున్నారు



నెల్లికుదురు,ఆగష్టు 25,ప్రభాతవార్త

కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు రాహుల్గాంధీ చేపట్టిన భారత జోడో యాత్రకోసం దేశంతోపాటు తెలంగాణ ప్రజలు ఎదిరిచూస్తున్నారని నెల్లికుదురు పిఏసిఎస్ డైరెక్టర్ గుగులోతు బాలాజీ నాయక్ అన్నారు.గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ...దేశం కోసం రాహుల్గాంధీ కుటుంబం ప్రాణ త్యాగం చేసిందని,వారి త్యాగంతోనే నేడు దేశప్రజలు సంతోషంగా స్వతంత్రంగా బతుకుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణులకు భీమా పథకం అమలు చేయాలి

చెన్నారావుపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త



విశ్వబ్రాహ్మణుల కులస్తులందరికి ప్రభుత్వం బీమా పథకం అమలు చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు రాసమల్ల సతీష్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రం చెన్నారావుపేటలో గురువార మాట్లాడుతూ అనాధికాలం నుండి విశ్వబ్రాహ్మణులంతా కులవృత్తిని నమ్ముకొ జీవిస్తున్నారన్నారు.అలాంటి వారికి తగిన ఉపాధి అవకాశాలు లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రస్తుతం మార్కెట్లో వస్తున్నటువంటి మల్టీ బ్రాండెడ్ కంపెనీల మూలంగా ఉపాధి దెబ్బతింటుందన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం బాదితులకు ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేసి ఆదుకోవాలన్నారు. అలాగే సెప్టెంబర్ 17 విశ్వకర్మ జయంతి నాటికి బీమా పథకం ప్రారంభం అయ్యేలా చూడాలన్నారు.

## రాత్రి వేళల్లో సైతం దీక్షలోనే వీఆర్ఏలు

చెన్నారావుపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త

న్యాయపరమైన డిమాండ్లు నెరవేర్చాలంటూ వీఆర్ఏలు చేపట్టిన సమ్మె రాత్రిపూట సైతం కొనసాగిస్తున్నారు. ఇదులో భాగంగా జిల్లాలోని ఏకశీల పార్కు వద్ద చేపట్టిన 48 గంటల మహాధర్నా కార్యక్రమానికి మండలం నుండి వీఆర్ఏలంతా తరళి వెళ్లిరు. తొలిరోజు గురువారం వంట వార్పు చేసి రాత్రి పూట సైతం దీక్షను కొనసాగించారు. ఒక పక్క వర్షం పడుతున్నప్పటికి మొక్కవోని దైర్ణంతో వీఆర్ఏలు దీక్ష కొనసాగించారు. ఈ కార్యక్రమంలో మండల జెఎసి చైర్మన్ శీలంరాజు, జనరల్ సెక్రటరి గొల్లపల్లి రాజశేఖర్, శివకోటి, శోభారాణి, స్రవంతి,రమేష్, శ్రీనివాస్, సునిల్, నర్సింహస్వామి తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## గ్రంధాలయ పఠనం అలవర్చుకోవాలి




నెల్లికుదురు,ఆగష్టు 25,ప్రభాతవార్త

ప్రతి విద్యార్థి చిన్నతనం నుండే గ్రంధాలయ పఠనాన్ని అలవర్చుకోవాలని మండలంలోని మునిగలవీడు కాంప్లెక్సు ఎచ్ఎం గంగాధర్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్యార్థులు గ్రంధాలయాల్లో పుస్తక పఠనం చేయడం వలన వారికి అనేక కొత్తకొత్త విశ్లేషనాత్మక పరిజ్ఞానం అలవడుతుందన్నారు.ఇదే పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు విద్యార్థుల కోసం గురువారం రూ.5వేల విలువైన పుస్తకాలను ప్రాథమిక పాఠశాలకు అందచేయడంతోపాటు, విద్యార్థుల్లో పొదుపు లక్షణాలు అలవర్చుకోవడానికి బాలల బ్యాంక్ పాసు పుస్తకాలను అందచేసిన ఉపాధ్యాయుడు యాకేందర్ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసీ చైర్మెన్ బాలరాజు, ఉపాధ్యాయులు కడియం వెంకన్న, వెంకటయ్య, వెంకటరమణ, సిఆర్పి డాక్టర్ బాస్కర్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంచుకున్న రంగంలో స్వశక్తితో ఎదుగాలి

### మాజీ జడ్పిటీసి వెంకటేశ్వర్లు



నెల్లికుదురు,ఆగష్టు 25,ప్రభాతవార్త

యువత స్వశక్తితో తాను ఎంచుకున్న రంగంలో ఆర్థిక ంగా ఎదుగుతూ రాణించాలని మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు యువతకు పిలుపునిచ్చారు.గురువారం మండల కేంద్రంలో మండల కేంద్రానికి చెందిన కాం గ్రేస్ పార్టీ నెల్లికుదురు పట్టణశాఖ మైనార్టీ సెల్ అధ్యక్షులు అజ్గర్ అలీ దంపతులు ఏర్పాటు చేసుకున్న రైతు కూరగాయల మార్కెట్ను స్థానిక కాంగ్రేస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెరుమాండ్ల మల్లేషమ్, సలుగు పూర్ణచందర్, కుమ్మరికుంట్ల మౌనేందర్, గడ్డం అరుణ్కుమార్, సట్ల యాకయ్య, కిషన్నాయక్, మల్లేష్, శంకర్, ఆకుల నర్సయ్యలతోపాటు పలువురు పాల్గొన్నారు.

## శరవేగంగా బృహత్ పల్లె ప్రకృతివనం పనులు

కారేపల్లి, ఆగష్టు 25, ప్రభాతవార్త

సింగరేణి మండలం మాదారంలో మైన్స్ సమీపం వద్ద బృహత్ పల్లె ప్రకృతి వనం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్ ఇటీవల మాదారం పర్యటించి ప్రకృతివనంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు సుమారు 15 ఎకరాలకు పైగా స్తలంలో 20వేల పైన మొక్కలను నాటేందుకు విస్తృతంగా పనులు చేపట్టారు వివిధ రకాల పూలమొక్కలతో పాట ఆయుర్వేదిక్ ఇతర మొక్కలను కూడా నాటనున్నారు. ప్రకృతి వనంలో పాదచారులు నడిచేందుకు వీలుగా రహదారులు ఏర్పాటుచేయడంతో పాటు చుట్టూ ఫినిషింగ్పూర్తి చేసారు. ప్రకృతి వనం పనుల గురించి సర్పంచ్ అజ్మీరనరేష్ నాయక్ మాట్లాడుతూ మొక్కలను సంరక్షించే క్రమంలో అండర్పైప్లైన్ ద్వారా నీటి సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు ఇప్పటికే 4వేలకు మొక్కలకు పైగా నాటామన్నారు త్వరలోనే పూర్తిస్థాయిలో మొక్కలను నాటి టార్గెట్ను పూర్తిచేస్తామన్నారు.

# కలెక్టరేట్ల ముట్టడిని జయప్రదం చేయాలి

*తొర్రూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త*

ఆహార పదార్థాలపై జిఎస్‌టిని విధించడాని న్ని నిరసిస్తూ ప్రజాపంథా ఆధ్వర్యంలో ఈనెల 29న రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమాని ప్రజలు విజవంతం చేయాలని సిపిఐఎంఎల్ ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రవి కోరారు. కలక్టరేట్ల ముట్డడికి కార్యక్రమానికి సంబంధించి పార్టీ ఆధ్వర్యంలో ప్రచురించిన కరపత్రాల ఆవిష్కరణ సందర్భంగా తొర్రూరులో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. స్వాతం త్ర వజ్రోత్సవ సంబురాలలో మునిగి తేలుతున్న తరుణంలో దేశంలో ఆహార పదార్థాలపై జిఎస్టీని విధించడం ప్రజలు తీవ్రంగా తప్పు పడుతున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ధరలు తగ్గిస్తామని గొప్పలు చెప్పిన బిజెపి ఆ దిశగా చర్యలు చేపట్టకపోగా మధ్యతరగతి, పేదవర్గాలపై భారం మోపే విధంగా జిఎస్టీ పేరుతో, పెట్రోలియం ఉత్పత్తుల ధరల పెంచుతూ పోతున న్నదన్నారు. కోవిడ్ నేపథ్య ంలో గత రెండు సంవత్సరాలుగా ధరల పెంపుతో మోయలేని భారాన్ని మోస్తున్న ప్రజలపై మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా ఇప్పుడు ఆహార పదార్థాలపై జిఎస్టీ విధించడం అన్యాయమన్నారు. విద్యారు ్థల బోధనోపకరణాలపై కూడా ఐదు శాతం జిఎస్టీని అమలు చేయడం సిగ్గుచేటన్నారు. అసైన్డ్ గేమింగ్, గుర్రపు పందాలు, లాటరీల వంటి జూదా లపై 25శాతం పన్నులు విధించాలన న్న నిపుణుల సూచనలను పెడచెవిన పెట్టిన కేంద్ర ప్రభుత్వానికి పేదల పట్ల కనీస ఆలోచన లేదన్నారు. మరోవైపు జిఎస్టీ సాకుతో రాష్ట్ర ప్రభుత్వం కూడా బస్సు, విద్యుత్ చార్జీలు, రిజిస్ట్రేషన్ ఫీజులు భారీగా పెంచి ప్రజలను మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర పాలకులు కొనసాగిస్తున్న ప్రజావ్యతిరేక కార్యకలాపాలకు నిరసనగా చేపడుతున్న కలక్టరేట్ల ముట్టడిని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సబ్‌డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, డివిజన్, సబ్‌డివిజన్ నాయకులు కె.రాజేశ్వర్‌రెడ్డి, చింతా నవీన్, వెంకన్న, లక్ష్మి, సోమక్క పాల్గొన్నారు.



## రాజాసింగ్ శాసనసభ్యత్వాన్ని రద్దు చేయాలి

*తొర్రూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త*

వివాదాస్పద వ్యాఖ్యలు చేసి ముస్లింల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు జలీల్ డిమాండ్ చేసారు. ఈమేరకు రాజాసింగ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గురువారం తొర్రూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం కల ఏకైక దేశం భారతదేశమని, తెలంగాణా రాష్ట్రంలోని వారందరూ కూడా గంగా, యమునా తహజీబ్‌లాగా కలిసిమెలిసి ఉంటున్నారని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మతోన్మాదంతో మతాల మధ్య గొడవలు సృష్టించే విధంగా వ్యవహరిస్తూ రాజాసింగ్ లాంటి వారు రాక్షసానందం పొందుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం నాయకులు ఎండి అమీర్, ఎండి గుంషావలి, ఎస్‌కె జఫిరొద్దీన్, ఎండి అబ్దుల్ రహమాన్, ఎండి గని, గఫార్, కరీం, నఫీజ్, వలీఉల్లా పాల్గొన్నారు.



## పెండింగ్ స్కాలర్‌షిప్‌ను వెంటనే విడుదల చేయాలి

*గార్ల, ఆగస్టు25 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు అందాల్సిన 3500కోట్ల రూపాయల స్కాలర్‌షిప్, ఫీజు రీయంబర్స్‌మెంటును విడుదల చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి వెంటనే విడుదల చేయాలని పిడిఎస్‌యు జిల్లా నాయకులు మహేష్‌కుమార్ డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, రియాంబర్స్‌మెంటును విడుదల చేయాలని గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట పార్టీ ఆద్వర్యంలో ధన్నాకార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు తెరాస ప్రభుత్వం విద్యారంగంపై సవతితల్లి ప్రేమచూపుతు నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. స్కాలర్‌షిప్, రియాంబర్స్‌మెంటు విడుదల చేయకుండా పెండింగులో పెట్టడంతో విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారని, కోర్సులు పూర్తి చేసుకొని సర్టిఫికెట్లు చేతికందక ఉన్నత చదువులకు ఆటంకంగా మారుతుందని, ఏ ంచేయాలో దిక్కుతోచని స్థితిలో విద్యార్థులు ఉన్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యార్థుల ఇబ్బందులను ఆలకించి వెంటనే పెండింగ్ స్కాలర్‌షిప్, రియాంబర్స్‌మెంటు లను విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని లేని యెడలా పార్టి ఆద్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.




## ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభను జయప్రదం చేయాలి

*మహబూబాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడం కోసం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభ ఈనెల 27న వరంగల్ నగరంలో నిర్వహించడం జరుగుతుందని ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని బిజెపి పట్టణాధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టీఆర్ఎస్ ప్రభుత్వానికి రాష్ట్రంలో బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లె సందీప్, జల్లి ప్రశాంత్, మల్లం యశ్వంత్, వెన్నమల్ల సందీప్, నరేష్ నాయక్, పల్లె మహేష్, తదితరులు ఉన్నారు.



## వెంకటాపూర్ ఎస్సైని సన్మానించిన సర్పంచ్‌ల ఫోరం

*వెంకటాపూర్, ఆగస్టు 25, ప్రభాతవార్త :*

వెంకటాపూర్ మండల నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన తాజొద్దిన్ ను వెంకటాపూర్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మేడబోయిన అశోక్ ఆధ్వర్యంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఎస్సైకి పూల గుచ్చం అందజేసి, శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మేకల మహేందర్, తుమ్మేటి రాజిరెడ్డి, మాడ ప్రకాశ్, జగన్మోహన్ రావు, గట్టు కుమారస్వామి, పాము కుంట్ల భద్రయ్య, రంజని ప్రసాద్ రెడ్డి , దోలి రజిత శ్రీనివాస్, జయలక్ష్మి భద్రయ్య, స్వప్న శ్రీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.






## ఆశ్రమోన్నతపాఠశాల వార్డెన్ సస్పెన్షన్

*గూడూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త*

గూడూరు గిరిజన బాలికల ఆశ్రమోన్నతపాఠశాల వార్డెన్ ఎం.అనితను విధుల నుండి సస్పెండ్ చేస్తూ డిటిడిఓ ఎర్రయ్య ఉత్తర్వులు జారీ చేసారు. వార్డున్‌పై పలు ఆరోపణలు చేస్తూ ఈనెల 24 ఆశ్రమోన్నతపాఠశాల బాలికలు ఆందోళనకు దిగి ధర్నా చేసిన నేపథ్యంలో ఆశ్రమోన్నతపాఠశాలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్ అభిలాష అభినవ్‌తో పాటు గూడూరు ఎంపిడిఓ, ఎటిడిఓలు బాలికలతో మాట్లాడి వారి ఆరోపణల నేపథ్యంలో తమ నివేదికలను జిల్లా కలెక్టర్‌కు అందజేసారు. దీనిపై అదేరోజు రాత్రి చర్యల కొరకు కసరత్తు చేసిన అధికారులు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వార్డెన్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయగా గురువారం ఉదయం ఆశ్రమపాఠశాల హెచ్‌ఎం సాయిబాబా, వార్డెన్ అనితలకు వాటిని అందజేసారు. వార్డెన్ సస్పెన్షన్ నేపథ్యంలో వసతిగృహ నిర్వహణ భాధ్యతను హెచ్‌ఎం సాయిబాబాకు అప్పగిస్తున్నట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఈమేరకు గురువారం నుండి వసతిగృహ నిర్వహణ భాధ్యతలు చేపట్టినట్లు హెచ్‌ఎం తెలిపారు.

## చర్లతండా వాసికి గోల్డ్‌మెడల్

*గూడూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త*

కాకతీయ యూనివర్సిటీ స్నాతకోత్సవం సందర్భంగా కెయులో



విద్యనభ్యసించిన మండలంలోని గుండెంగ శివారు చర్లతండాకు చెందిన బోడ వంశీ నాయక్ గోల్డ్‌మెడల్ అందు కున్నారు. కెయులో 2011-13 సంవత్సరంలో రాజనీ తిశాస్త్రం పూర్తి చేసిన వంశీనాయక్ ప్రస్తుతం ఉస్మానియా యూనివ ర్సిటీలో పిహెచ్‌డి చేస్తున్నారు. కెయు ప్రాంగణంలో గరువారం జరిగిన స్నాతకోత్సవం సందర్భంగా యూనివర్సిటీ పెద్దలు డిగ్రీ పట్టాతో పాటు గోల్డ్‌మెడల్ అందజేసారు. కాగా గోల్డ్‌మెడల్‌ను అందుకున్న వంశీనాయక్‌ను గుండెంగ ప్రాంత వాసులు అభినందించారు.

## ఆరోగ్య కరదీపికల పంపిణి

*గూడూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త*

తెలంగాణ ఆయుష్‌విభాగం ఆధ్వర్యంలో ముద్రించిన ఆరోగ్య కరదీపికలను గురువారం గూడూరు హోమియో డిస్పెన్సరీలో పంపిణి చేసారు. ఈ సందర్భంగా డిస్పెన్సరీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిహెచ్‌సి సూపరిండెంట్‌తో పాటు పలువురు వైద్యాధికారులు ఈ కరదీపికలను ఆవిష్కరించారు. వివిధ వ్యాధులకు హోమియో, ఆయుర్వేద చికిత్స గురించి వివరిస్తూ ప్రచురించిన ఈ పుస్తకాలను ఆసుపత్రికి వైద్య పరీక్షలకై వచ్చిన వారికి పంపిణి చేసారు. కార్యక్రమంలో వైద్యాధికారులు వీరన్న, భరత్‌రెడ్డి, రజిత, వసుంధర, సిబ్బంది సంజీవరావు, ఇందుమతి తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా బండి సంజయ్ యాత్ర

జఫర్‌గడ్, ఆగస్టు26, ప్రభాతవార్త: బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండిసంజయ్ చేపట్టిన ప్రజాసంగ్రామ యాత్ర శుక్రవారం జఫర్‌గడ్ మండలం కూనూరు, ఉప్పుగల్లు గ్రామంలో ప్రశాంతంగా సాగింది. ఈసందర్భంగా ఉప్పుగల్లు గ్రామం నుంచి కూనూరు గ్రామం వరకు బండిసంజయ్ చేపట్టిన ప్రజాసంగ్రామ యాత్ర భారీ పోలీసులు, బీజేపీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా సంగ్రామయాత్ర నిర్వహించారు. పాముునూరు నుంచి ప్రారంభమై ఉప్పుగల్‌గ్రామ శివారులోని పంట పొలాల్లో పనిచేస్తున్న కూలీల దగ్గరకు బండిసంజయ్ వెళ్లి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రామాల మీదుగా సాగిన యాత్రలో ప్రజలకు అభివాదం చేస్తూ రానున్న రోజుల్లో తెలంగాణకు మంచి రోజులు వస్తాయని, గడిలోపాలన అంతం తథ్యమని అనారు. ఎన్ని అడ్డంకులు ఎన్ని శక్తులు బీజేపీ శక్తిని ఆపలేరని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎందరికో ఆదర్శ మూర్తి మదర్ థెరిస్సా

### - ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

మహబూబాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త: ఇతర దేశంలో జన్మించి మనదేశానికి వచ్చి తన వంతు బాధ్యతగా మానవత్వంతో ఎంతోమంది తన శక్తిమేరకు సహాయ సహకారాలు అందించిన ఎందరికో ఆదర్శమూర్తి మదర్ థెరిస్సా అని మానుకోట ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ సెంటర్ మదర్ థెరిస్సా విగ్రహానికి ఆమె జయంతి వేడుకల సందర్భంగా పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో కలకత్తా పక్కన మురికివాడలో నివసిస్తున్న పేదల బాధను చూసి అక్కున చేర్చుకొని ఆదుకున్న త్యాగమూర్తురాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి అబ్దుల్ హై, మున్సిపల్ చైర్మన్ రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, బొడ్డు సుధాకర్, వార్డు కౌన్సిలర్లు బాలు నాయక్, దండెబోయిన ఋజ్జి వెంకన్న, కోఆప్షన్ సభ్యులు ఇస్మాయిల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నునావత్ రాధా, మాజీ జెడ్పీటీసీ జిన్నారెడ్డి పద్మజా, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గుగులోతు వెంకట్ నాయక్, చెన్నా సీతారాములు, తిప్పర్తి శ్రీధర్, విజయ, తదితరులు ఉన్నారు.

## ఆలయంను సందర్శించిన జీఎం

భూపాలపల్లి, ఆగస్టు26, ప్రభాతవార్త: భూపాలపల్లి ఏరియాలోని కెటికే 1వ గని ఆవరణలోని దుర్గామాత ఆలయంను జీఎం బళ్లారి శ్రీనివాసరావు శుక్రవారం సందర్శించారు. ఆలయంకు చేరుకున్న జీఎంకు గనికి చెందిన అధికారులు, ఆలయ కమిటీ మెంబర్‌లు సాదరంగా స్వాగతం పలికారు. ఆలయంలో జీఎం శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు నిర్వహించగా గ్రూప్ ఆఫ్ ఏజంట్ ఎంవి రావు, గని మేనేజర్ చంద్రశేఖర్, శైలేంద్రకుమార్, రహీమాన్, లోకేష్, ఆలయ కమిటీ చైర్మన్ దేవరకొండ మధు, తిరుపతిరెడ్డి, ఫిట్ సెక్రటరి గాజె సాంబయ్య, నరేడ్ల సంపత్, కనకయ్య, సమ్మయ్య పాల్గొన్నారు.



## సామరస్యం సమన్వాయం ముఖ్యం

### - గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

### - జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 26, ప్రభాతవార్త: వినాయకచవితి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని ఉత్సవ కమిటీ సభ్యులకు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆర్తి గార్డెన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పండుగలన్నీ ప్రజలు సామరస్యంగా జరుపుకొని ఏ అవసరం, నదుపాయం కల్పించాల్సి వచ్చినప్పుడు ఇచ్చిపుచ్చుకునే సాంప్రదాయం పాటించాలన్నారు. వినాయక చవితి ఉత్సవాలపై సుప్రీంకోర్టు ఆంక్షల మేరకు మండపాల వద్ద రాత్రి వేళల్లో మైకులను పెట్టకూడదని, భజన కార్యక్రమాలను ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. పండుగ వేళ వచ్చే పుకార్లను నమ్మకూడదని ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా కమిటీ బాధ్యులు అక్కడే ఉండి పూజలు నిర్వహించి ముస్లీం ప్రార్థన సమయంలో సమన్వయం పాటించాలన్నారు. విద్యుత్, పోలీస్ శాఖల నిబంధనలు పాటిస్తూ అనుమతులు తప్పక పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు సదయ్య, రఘు, సిఐలు, ఎస్సైలు తదితరులు ఉన్నారు.



## రంగాయచెరువు ప్రధాన కాల్వకు గండి



### పట్టించుకోని సంబంధిత అధికారులు

### గండిని పూడ్చిన రైతన్నలు

నల్లబెల్లి, ఆగస్టు 26,ప్రభాతవార్త: మండలంలోని రంగాయచెరువు ప్రధాన కాల్వ గోవిందాపూర్ శివారులోని నల్లమాట్ దగ్గర జులైనెలలో కురిసిన వర్షాలకు భారీ గండి పడటంతో నీరంతా వృధా పోతుందని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేశారు. గండి పడి గత రెండు నెలలు పూర్తవుతున్నప్పటికి దీనిపై సంబందిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకో పోగా నిధులు లేవు. మాకు జీతాలు లేవని అధికారులు పేర్కొన్నారంటూ రైతన్నలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయకట్టు రైతులు గొట్కుల బుచ్చిరెడ్డి, కూస లింగారెడ్డి, గౌరి మల్లారెడ్డి ఆధ్వర్యంలో సుమారు పది మంది రైతులు సమూహంగా ఏర్పడి జెసిబి సహాయంతో తమ సొంత ఖర్చుల నుండి ఆ గండిని శుక్రవారం పూడ్చినట్లు వారు పేర్కొన్నారు. ఇంతజరుగుతున్నప్పటికి సంఘటనస్థలానికి చేరుకున్న సంబందిత శాఖ అధికారులు ప్రేక్షక పాత్ర పోషించారే తప్ప తమకు ఏమాత్రం సహకరించలేదని రైతన్నలు వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి గొలుసుకట్టు చెరువులకు రిజర్వాయర్‌లకు పెద్ద పీట వేస్తున్నప్పటికి సంబందిత అధికారుల నిర్లక్ష్యంతో ఇలాంటి సమస్యలు సమస్యగా మిగిలిపోతున్నాయని రైతన్నలు పేర్కొన్నారు. ఓ వక్క పంటలకు రంగాయ చెరువు ద్వారా నీరందించే ప్రధాన కాల్వ నల్లమాటు దగ్గర గండి పడటం వల్ల సాగు నీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఈ ఇబ్బందులు అటు అధికారులకు, ఇటు పాలకులకు పట్టింపు లేకుండా పోయిందని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు రోజులుగా ఈ పనులు రైతన్నలు యుద్ధ ప్రాతిపాదికన చేయడం వల్లనే గండి పూడ్చడం జరిగింద బాధిత ఆయకట్టు రైతులు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు ఇలాంటి సమస్యలను పునరావృతం కాకుండా నాణ్యతతో కూడిన కాల్వను నిర్మించడంతో పాటు గండ్లు పడిన చోట యుద్ధ ప్రాతిపాదికన మరమ్మత్తులు చేసి అందరికి అన్నం పెట్టే అన్నదాతలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సాగునీరందించాలని ఆయకట్టు రైతులు డిమాండ్ చేశారు.

## సంగ్రామయాత్రలో టీఆర్ఎస్ కార్యకర్తపై బీజేపీ నాయకుల దాడి

జఫర్‌గడ్, ఆగస్టు26, ప్రభాతవార్త:





జఫర్‌గడ్ మండలంలోని కూనూరు గ్రామానికి ప్రజా సంగ్రామ యాత్ర చేరుకోవడంతో అక్కడే ఉన్న టీఆర్ఎస్ కార్యకర్త బండి సంజయ్ గోబ్యాక్ అంటూ నినాదాలు చేయడంతో టీఆర్ఎస్ కార్యకర్త చాగంటి రాజుపై బీజేపీ కార్యకర్తలు దాడిచేశారు. ఈసందర్భంగా ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీచార్జి చేశారు. ఈ లాఠీచార్జిలో బీజేపీ కార్యకర్తలకు సైతం లాఠీదెబ్బలు తగిలాయి. అంతేగాకుండా బీజేపీ కార్యకర్తలు పోలీసులు డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. లాఠీచార్జి చేసిన పోలీసులు వెంటనే క్షమాపణ చెపాపలని వారు డిమాండ్‌చేశారు. గాయపడిన చాగంటి రాజును ప్రైవేటు వాహనంలో పోలీసులు జనగామ ఆస్పత్రికి తరలించారు.

## ఆశ్రమోన్నత పాఠశాలలో వైద్యశిబిరం

గూడూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త: గూడూరు గిరిజన సంక్షేమశాఖ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. అయోధ్యాపురం పిహెచ్‌సి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో పాఠశాల బాలికలందరికి వైద్య పరీక్షలు నిర్వహించారు. మొత్తం 66 మందికి పరీక్షలు చేయగా 18 మంది జ్వరంతో బాధపడుతున్నట్లు గుర్తించడం జరిగిందని వైద్యాధికారి సాయినాథ్ తెలిపారు. వీరికి కోవిడ్ పరీక్షలు కూడా నిర్వహిం చడం జరిగిందని, అయితే ఎవరికి కూడా పాజిటివ్ రాలేదని తెలిపారు. ఈ సందర్భంగా వారు బాలికలకు పలు సూచనలు చేసారు. వ్యక్తిగత పరిశు భ్రతను పాటించాలని, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగా లని సూచించారు. రెండు రోజులుగా ఈ ఆశ్రమోన్నత పాఠశాలను ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు సంద ర్శించిన క్రమంలో శుక్రవారం వైద్యశిబిరం కూడా నిర్వ హించడంతో ఆశ్రమపాఠశాల ప్రాంగణంలో మూడు రోజులుగా సందడి నెలకొంది. వైద్య శిబిరంలో డిపిఎం ఓ లావారం, హెచ్ఇఒ లోక్ య, పిహెచ్ఎన్ కోమల, హెచ్‌వి హేమలత, ఎఎన్ఎం రజిత, ఎల్‌టి కృష్ణ పాల్గొన్నారు.

